303103

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్ర సచిత్ర వారపత్రిక
క్రొత్తశీర్షికలతో, వ్యంగ్యచిత్రాలతో
తాజాసినీవార్తలతో వెలువడుచున్నది
ప్రతివారం తప్పక చదువుచున్నారా?

ఆంధ్రపత్రిక

Regd. H. No 506 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 55, సంచిక 32

విజయవాడ, గురువారం 2—5—1968 THE ANDHRA PATRIKA MORNING ** 6 పుటలు : 12 పైసలు

ప్రధాన ప్రపంచ సమస్యలపై మరో విబంధరాజ్యాల సభ అవసరం

తగినసన్నాహాలు చేయాలని ఇందిర, సెలాసీలసమిష్టిప్రకటన

తాష్కెంట్ ప్రకటనపై ప్రశంస: ఆర్థిక,సాంకేతికఒప్పందం భారత్-ఇథియోపియాలను మరింత సన్నిహితం చేయగలదని ఆకాంక్ష

న్యూఢిల్లీ మే 1:

ఇథియోపియా చక్రవర్తి హెయిలీ సెలాసీ, భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి, విబంధ విధానం పట్ల తమ విశ్వాసాన్ని నేడు తమ సంయుక్త ప్రకటనలో పునరుద్ఘాటిస్తూ, విబంధ దేశాలు, అలాంటి ఆలోచనాసరళి గల యితర దేశాల మహాసభ మరొకసారి జరపడానికి తగు సన్నాహాలు జరగాలని అంగీకరించారు.

'నిర్గుటం, సామరస్యం, రాజనీతి' ద్వారా శాంతి సాధనకై జరిగే కృషికి తాష్కెంట్ ప్రకటన ఒక 'గొప్ప ఉదాహరణ' అని ఇథియా చక్రవర్తి హెయిలీసెలాసీ పేర్కొన్నారు.

తాష్కెంట్ ప్రకటనకు భారత్ తుచ. తప్పకుండా కట్టుబడి ఉన్నదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి తమకు హామీ యిచ్చినట్లు, చక్రవర్తి వెల్లడించారు.

చక్రవర్తి హెయిలీ సెలాసీ భారత్‌లో మూడు రోజుల పర్యటన ముగిసిన తర్వాత విడుదలయిన ఈ సమిష్టి ప్రకటన వెలువడింది.

యుగోస్లావియా అధ్యక్షుడు టిటో ప్రతిపాదించిన ప్రకారం మరొకసారి విబంధ రాజ్యాలు, అలాంటి ఉద్దేశ్యాలు కలిగిన ఇతర దేశాల సమావేశం జరిగితే, ముఖ్యమైన అంతర్జాతీయ సమస్యల పరిష్కారానికి,ప్రపంచ శాంతి పటిష్ఠతకు దోహదం జరగ గలదని ఉభయ నాయకులు ఆ ప్రకటనలో అంగీకరించారు. ఇలాంటి మహాసభ ఏర్పాటుకు తగు సన్నాహాలు జరగాలని ఉభయులూ భావించారు.

వియత్నాంలో పోరువ్యాప్తి నిరోధ అవకాశాన్ని సంతృప్తితో గుర్తిస్తూ, అనుకున్న కార్యక్రమాన్ని నిర్వర్తించడంలో ఎదురవుతున్న చిక్కులు పరిష్కరింపబడే, సమస్యను శాంతియుతంగా పరిష్కరించడానికి అర్థవంతమైన చర్చలకు దారితీయ గల సమావేశం ఏర్పాటు చేయడం సాధ్యం కాగలదన్న ఆశాభావాన్ని ఉభయ నాయకులు ప్రకటించారు.

పశ్చిమాసియా విషయం ప్రస్తావిస్తూ, ఈ ప్రాంతంలో ఏర్పడిన విషమ పరిస్థితి శాశ్వత పరిష్కారానికి ముందు బలప్రయోగంతో ఆక్రమించుకోబడిన ప్రాంతాలు ఖాళీ కావడం అవసరమని ఉభయ నాయకులు పేర్కొన్నారు.

పూర్తి నిరాయుధ కరణ జరగవలసిన అవసరం గట్టిగా పేర్కొనబడినప్పటికీ,అణ్వస్త్ర వ్యాప్తి నిరోధ ఒప్పందం గురించి ప్రత్యేకించి ఈ ప్రకటనలో ప్రస్తావించడం జరగలేదు. ఈ ఒప్పందం నిరాయుధికరణకు దారితీయ గల ఒక మెట్టు అని, ఇథియోపియా చక్రవర్తి ప్రధానితో చర్చల సందర్భంగా చెప్పినట్లు తెలుస్తున్నది. అణ్వస్త్ర వ్యాప్తి నిరోధాన్ని భారత్ బలపరుస్తున్నదనీ, అయితే ఈ ఒప్పందం పరిస్థితి అవసరాలకు తగ్గట్టుగా లేదని భావిస్తున్నాయనీ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఆయనతో చెప్పినట్లు తెలియవచ్చింది.

అణ్వస్త్ర నిరాయుధికరణ సాధించడానికి గాను అణ్వస్త్ర, దేశాలు పటిష్ఠమైన,సమర్థవంతమైన చర్యలు గైకొన గలవన్న ఆశాభావాన్ని సంయుక్త ప్రకటన వెలిబుచ్చింది.

భారత్, ఇథియోపియాల మధ్య ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ రంగాలలో నానాటికీ పెరుగుతున్న సన్నిహిత సంబంధాలను సంతృప్తితో గుర్తిస్తూ, ఉభయ దేశాలమధ్య పరస్పర ప్రయోజన కరమైన సహకారాన్ని పటిష్ఠం చేయడానికి త్వరగా ఒక వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకోవాలని, ఉభయనాయకులు అంగీకరించారు.

ఉభయ దేశాల చేత సంతకాలు చేయబడనున్న సాంకేతిక, ఆర్థిక, శాస్త్రీయ ఒప్పందం ఉభయ దేశాలను కలపడంలో విశేషించి చెప్పుకోదగ్గ మరొక గొలుసు కాగలదని సంయుక్త ప్రకటన పేర్కొన్నది.

న్యూఢిల్లీ, మే 1 : పశ్చిమ పాకిస్తాన్‌లో తర్బెలా వద్ద స్థాపించబోయే 240 మిలియన్ భారీ యంత్ర ఫ్యాక్టరీలో నియుక్తులయ్యే నిమిత్తం కొందరు పాకిస్తాన్ ఇంజనీర్‌లకు సాంకేతిక నిపుణులకు చైనా శిక్షణ యివ్వనున్నట్లు తెలుస్తోంది.

ఈ విషయంలో లభ్యం జరుగుతున్న

(మిగతా 4 వ పేజీలో)

చెన్నారెడ్డి అర్జీ తోసివేత

హైకోర్టు ఉత్తర్వు స్టేకు వెకేషన్ జడ్జీ తిరస్కృతి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 1: ఆంధ్రప్రదేశ్ శాసనసభకు తమ ఎన్నిక చెల్లదని హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వు అమలును నిలుపు చేయవలసిందని కోరుతూ, కేంద్రప్రభుత్వ మాజీ మంత్రి డా. ఎం. చెన్నారెడ్డి పెట్టుకున్న దరఖాస్తును హైకోర్టు వెకేషన్ జడ్జి శ్రీ ఎ. సింబశివరావు నేటి మధ్యాహ్నం త్రోసిపుచ్చారు.

హైకోర్టు ఉత్తర్వు అమలును నిలుపు చేయడానికి తగినంత కారణం ఉన్నట్టు తమకు అనిపించడం లేదని న్యాయమూర్తి ఉభయ పక్షాల వాదనలను విన్న అనంతరం ఇచ్చిన ఉత్తర్వులో పేర్కొన్నారు.

డా. చెన్నారెడ్డి తరపున శ్రీ కొరామ [illegible] వాదిస్తూ, డా. చెన్నారెడ్డి రాజ్యసభకు ఎన్నికైనట్టు వాదం యథార్థం కాదని [illegible] 1968 మార్చి 27 వ తేదీన ఎన్నికయినప్పటికీ ఆయనచట్టం [illegible] రాజ్యసభ సభ్యుడయ్యారని సభ [illegible] పిల్చేందుకు ఆయన [illegible] చేయవలసి. ఉన్నదనీ [illegible] 60 రోజులలోగా ప్రమాణ [illegible] ఆయన సభ్యత్వానికి అర్హత [illegible] ఆయన స్థానానికి ఖాళీ ఏర్పడడం [illegible] అన్నారు.

60 రోజుల లక్ష్యం అయన (డా. చెన్నారెడ్డి) ఎన్నికైన తేదీనుంచి ప్రారంభమవుతుందని, ప్రజాప్రతినిధుల చట్టం 154 వ సెక్షన్ క్రింద ఆరేళ్ల సభ్యత్వకాలం డా. చెన్నారెడ్డి ప్రమాణస్వీకారం చేసిన రోజునుంచి కాక, ఎన్నికైన తేదీనుంచి అమలులోకి వస్తుందని శ్రీ రామచంద్రరావు పేర్కొన్నారు. ఎన్నికల కమిషనర్ ఇచ్చిన సర్టిఫికేట్ ప్రకారం డా. చెన్నారెడ్డి రాజ్యసభకు ఎన్నికై

(మిగతా 3 వ పేజీలో)

కంచికచర్ల హత్య కేసు:

హరిజన బాలుణ్ణి తగులబెట్టిన తీరు

ప్రాసిక్యూషన్ వెంటి సాక్షి వివరణ : గన్నవరంలో విచారణ ప్రారంభం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గన్నవరం, మే 1: ఇనాళ కంచికచర్ల హత్య కేసు విచారణ ప్రారంభమైంది. ప్రాసిక్యూషన్ తరపున ఇద్దరు సాక్షులను విచారించారు. వారిద్దరు కూడా అక్కడ జరిగిన సంఘటనలను స్వయంగా చూచామని, ముద్దాయిలందర్నీ గుర్తుపట్టారు.

మొదటి ముఖ్యమైన సాక్షి షేక్‌మస్తాన్, గడ్డె పీరినాగయ్య పొగాకు బారన్ ఫైర్‌మన్‌గా ఉంటున్నారు. అతను తన సాక్ష్యంలో చెప్పిన విషయాల సారంశం ఇలా ఉంది.

సంక్రాంతి పండుగకు ముందు అక్కడికి వచ్చి పని లో చేరాడు. 2 నెలలు పని చేశాడు. గత సంవత్సరం కూడా సంక్రాంతి సమయంలో పొగాకు సీజన్‌కు వచ్చి 2 నెలలు పనిచేశాడు. అతడు చూచినది చనిపోయిన ఆరుట్లకోటేశు అతణ్ణి వెనకకు చేతులు తాడుతో కట్టి ఆ పొగాకు బారన్ ముందు ఉన్న ఎందిరిదగ్గరకు తీసుకువచ్చారు. అప్పుడతను తమ బారన్‌దగ్గర ఉన్నాడు. అదే తాడు కొంతవిప్పి ఆ పందిరి నిర్మించబడిన సరిగ్గుంజకు కట్టేశారు.మొదటి ముద్దాయి నన్నపనేని వెంకటేశ్వరరావు గ్రర్‌తో కొట్టాడు. తరువాత ఇంకో ముద్దాయి కూడా బాగాక్కర్‌తో కొట్టాడు. నలిద్దరు చేతులతో కొట్టారు. ఇట్లా గంట గంటన్నరసేపు కొట్టారు. కొడుతూ ఇంకా ఏం నేరాలు చేశావు చెప్పు అని 'లంజకొడకా' అని దుర్భాషలాడారు. నేను ఇంకేమీ చేయలేదని అతను అన్నాడు.

తరువాత ఇంకో ముద్దాయి ఇట్లా లాభం లేదు నిప్పు పెడితే గాని చెప్పడు అని అన్నాడు. అప్పుడు ఒక ముద్దాయి నిప్పు పుల్ల వెలిగించి చొక్కాకు అంటించడానికి ప్రయత్నం చేశాడు. గాలివల్ల ఆరిపోయింది. అప్పుడు నిప్పంటించరా అన్న ముద్దాయి ఇలా కాదు కిరసనాయిలు పోసి నిప్పు అంటించండిఅన్నాడు. ఆ పైన 6 వ ముద్దాయి చిన్ని ఆ బారన్‌లో ఉన్న కిరసనాయిలు డబ్బా తీసుకువచ్చి ఆ కిరసనాయిలు గుడ్డలమీద పోశాడు. 3వ ముద్దాయి నిప్పు పుల్ల వెలిగించి చొక్కాకు అంటించాడు. గుప్పుమని మంటలు లేచాయి. అప్పుడు 3వ ముద్దాయి మంటలు ఆర్పడానికి, అతని గుడ్డలు లాగడానికి ప్రయత్నం చేశాడు. గుడ్డలు రాలేవు. మంటలు చల్లారలేదు. అతని చేతులు కాలాయి. ఇంతలోపల పాకి మస్తాన్ అక్కడ బొగ్గు కాలిన బూడిద రెండుసార్లు షనల్‌తో పోశాడు. అప్పటికి మంటలు చల్లారలేదు. గుడ్డలన్నీ కాలిపోయి, కట్టిన తాడుకూడాకాలింది. కోటేశు విపరీతమైన బాధపడ్డాడు. అప్పుడు సాక్షి మస్తాన్ అతని పైనున్న కండువా తీసి అతని పిచ్చాడు. అది కట్టుకొని కేకలు వేసుకుంటూ పరుగెత్తాడు.

ఈ మస్తాన్ నత్తినపల్లి తాలూకా వాడు. అతడు బారన్‌సీజన్‌లో వచ్చి పని చేస్తున్నాడు.

2 వ సాక్షి లారీడ్రైవరు కంచికచర్ల గ్రామం అతడు లారీ లోడ్‌కోసం అక్కడ దగ్గర ఉన్నటువంటి తాన్జానియాపొగాకు కంపెనీ దగ్గరకు వచ్చి ఉన్నాడు. ఈ సంఘటన జరగడం చూచానని చెప్పాడు.

ఏప్రిల్ 27 వ తేదీన పులివెందుల రాతినార గనులను సందర్శిస్తున్న ముఖ్యమంత్రి

తిమ్మారెడ్డిరాజీనామా చేయడం మంచిది

మోహనధారియా సూచన: హరిజనులపై మంత్రి వ్యాఖ్యకు రాజ్యసభలో ఆగ్రహం

న్యూఢిల్లీ, మే 1:

హరిజనులపై అవమానకరమైన వ్యాఖ్యానాలు చేసినట్లు చెప్పబడుతున్న ఆంధ్రప్రదేశ్ వ్యవసాయమంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి తమపై అనుమానం పోగొట్టడంకోసం వెంటనే రాజీనామా చేసి, స్వతంత్ర ప్రమాణాన్ని నెలకొల్పవుండవలసిందని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ మోహనధారియా నేడు రాజ్యసభలో చెప్పారు.

ఈ విషయంలో రాజ్యాంగ సంబంధమైన బాధ్యత కూడా ఉన్న కేంద్రం, వ్యాఖ్యలపై విడిగా దర్యాప్తు జరపాలని ఆయన చెప్పారు.

హరిజనులపై శ్రీ తిమ్మారెడ్డి చేసినట్లు చెప్పబడుతున్న వ్యాఖ్యలకు రాజ్యసభ నేడు కోపోద్రిక్తత ప్రకటించింది.

ఈ వ్యాఖ్యలు ఆయన నోటిన మాట నిజమే అయితే ఆయనను బర్తరఫ్ చేయాలని, అర్జున్ అరోరా (కాం) ప్రతిపాదించిన సావధాన తీర్మానంపై గంటన్నేపు జరిగిన చర్చలో పాల్గొన్న సభ్యులు కోరారు.

ఈ వ్యాఖ్యల ఆరోపణకు శ్రీ తిమ్మారెడ్డి ఖండనతో కూడిన ప్రకటనను అంతకుముందు దేశీయాంగశాఖసహాయమంత్రి శ్రీ విద్యాచరణ్ శుక్లా చదివారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి స్వయంగా ఈవిషయాన్ని పరిశీలించి, మే4, 5 తేదీలలో నివేదిక పంపుతారని ఆయనచెప్పారు.

కేంద్రం నియోగించిన అధికారి పంపిన నివేదిక అందినదని శ్రీ శుక్లా తెలిపారు. ఆ నివేదిక వివరాలను ఆయన వెల్లడించలేదు. ముఖ్యమంత్రి నివేదిక అందిన తర్వాత, కాబినెట్‌లో దీనిపై చర్చించవలసినవర్యలనుకేంద్ర పరిశీలిస్తుందని ఆయనచెప్పారు.(యు.ఎస్.ఐ.)

ఈ విషయంలో లభ్యం జరుగుతున్న

(మిగతా 4 వ పేజీలో)

తిమ్మారెడ్డి వ్యాఖ్యలపై మే 6న లోక్‌సభలో చవాన్ ప్రకటన

న్యూఢిల్లీ, మే 1 : హరిజనులపై ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ మంత్రి శ్రీ తిమ్మారెడ్డి చేసినట్లు చెప్పబడుతున్న వ్యాఖ్యలను గురించి మే 6వ తేదీన దేశీయాంగ మంత్రి శ్రీ చవాన్ లోక్‌సభలో ఒక ప్రకటన చేయగలరని, సభాపతి శ్రీ సంజీవరెడ్డి నేడు సభలో ప్రకటించారు.

దేశీయాంగ మంత్రి ప్రకటన విన్న తర్వాత, ఈ విషయంపై జరగ వలసిన చర్చ స్వరూపంపై తుది నిర్ణయం చేయాలని, సభా కార్యకలాపాల సలహా సంఘం విన్న నిర్ణయించిందని ఆయన తెలిపారు.

యు. ఎస్. ఐ. వార్తా సంస్థ శ్రీ తిమ్మారెడ్డి వ్యాఖ్యలను ప్రసారం చేయక పొయినప్పటికీ ఆంధ్ర ప్రభుత్వం ఆ సంస్థకు పంపిన వివరణ నేనేమన, ఈ విషయమై దర్యాప్తు జరపాలని శ్రీ హోం బారువా అన్నారు.

దేశీయాంగ మంత్రి తప్పకుండా ఈ విషయం పరిశీలించ వచ్చునని సభాపతి తెలిపారు. (యు. ఎస్. ఐ)

92 సంవత్సరాల స్త్రీకి విడాకులు

న్యూయార్క్, మే 1: తనకన్న 14 సంవత్సరాలు చిన్నవాడని వివాహం చేసికొన్న ఒక 92 సంవత్సరాల స్త్రీకి మాన్‌హాట్టన్ సుప్రీం కోర్టు విడాకులు యిప్పించింది. ఆమె పేరు మాడిజటాన్.

గత ఆగస్టు 7 వ తేదీన తాను వడ్రంగి పని చేసే మెయిన్‌డయాన్‌ను పెళ్లి చేసుకొన్నానని, అతడు తనను హింసిస్తున్నట్టు, తననుసంరక్షించగోరుతున్నట్టు చెప్పాడనీ ఆమె తెలిపింది.

కాని అమెరికాలో తాను శాశ్వతంగా ఉండాలని అతను అబద్ధం చెప్పినట్టు అతను ఇంగ్లండ్ నుంచి వచ్చినట్టు తనకు సెప్టెంబర్‌లో తెలిసిందని ఆమె అన్నది. ప్రతిరోజూ తాను అతనికిడబ్బు యివ్వనలసివచ్చేదని ఆమె పేర్కొన్నది.

(యు. ఎస్. ఐ.)

భరణాల సమస్యపై విభేదాలు లేవు

కేంద్ర మంత్రివర్గం తరపున రాజ్యసభలో దేశీయాంగమంత్రి చవాన్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, మే 1:

మాజీ సంస్థానాధీశుల భరణాలను, ప్రత్యేక హక్కులను రద్దుచేసే విషయమై కేంద్రమంత్రివర్గంలో ఎలాంటి అభిప్రాయభేదాలు లేవని దేశీయాంగమంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు రాజ్యసభలో స్పష్టం చేశారు.

ఈ విషయమై అఖిల భారత కాంగ్రెస్ సంఘం ఆమోదించిన తీర్మానాన్ని అమలు చేయరాదని తమ పై ఎలాంటి వత్తిడి రావడం లేదని కూడా శ్రీ చవాన్ శ్రీ మోహన్ ధారియా అడిగిన ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

భరణాల రద్దు సమస్యపై మే నెల చివరి వారంలో మళ్లీ చర్చలు జరిపేందుకు మాజీ సంస్థానాధిపతుల సంఘం ప్రతినిధులను కలుసుకునేందుకు తాము ప్రయత్నిస్తున్నామని ఆయన తెలియజేశారు.

అఖిల భారత కాంగ్రెస్ సంఘం ఆమోదించిన తీర్మానాన్ని అమలు చేయడంలో జరుగుతున్న జాప్యాన్ని శ్రీయుతులు ఎస్. కె. వైశంపాయన్, భూపేశ్‌గుప్తా,మోహన్‌ధారియాసహా కొందర సభ్యులు నిలదీశారు.

ఎ. ఐ. సి. సి. తీర్మానాన్ని అమలు చేయడానికి ప్రభుత్వం పూనుకున్నదని దేశీయాంగమంత్రి చెప్పారు. "అయితే దానిని అమలు చేయడంలో సంప్రదింపులు జరుపుతామని సూచించాం. మనం చేసే దానికి వారి (సంస్థానాధీశుల) అంగీకారం పొందితే చాలా బాగా ఉంటుంది" అని కూడా ఆయనఅన్నారు.

దేశీయాంగమంత్రి ఆశించినట్టుగా మార్చి మాసంలో మాజీ సంస్థానాధీశులతో సమావేశం జరుగకపోవడాన్నిబట్టి సంస్థానాధీశుల అభిప్రాయం ఏమిటో తెలియడం లేదా అనీ, ప్రభుత్వం ఇకపై వేచి ఉండక చొరవ తీసుకుని ఏదైనా చర్య తీసుకుంటుందా అనీ శ్రీ వైశంపాయన్ అడిగారు.

శ్రీ చవాన్ ఇందుకు ప్రత్యుత్తరమిస్తూ, సంస్థానాధీశుల సంఘ కార్యవర్గం మార్చి మాసంలో సమావేశం కాగలదని తాముఆశించామనీ, దురదృష్టవశాత్తు ఆ నెలలో అది సమావేశం కాలేదనీ, కొద్ది రోజులక్రితం బొంబాయిలో సమావేశం జరిగినట్లు తెలిసిందనీ తెల్పారు. "ఆ సమావేశంలో జరిగిన నిర్ణయాలు ఏమిటో నాకు తెలియదు. వారి అభిప్రాయాలకై వేచి చూడడం న్యాయమని నేను భావిస్తున్నాను"అని ఆయనవివరించారు.

శ్రీ భూపేశ్‌గుప్తా: ఎంతకాలం వేచిఉంటారు?

శ్రీ చవాన్: ఇది కొంత వోర్పు చూపవలసిన విషయం. మనమేదో హడావిడిగా నిర్ణయాలు వస్తున్నామన్న భావం కలిగించడం మాకు ఇష్టం లేదు. ఈ నెల చివరి వారం సమావేశం కావలసిందిగా వారిని ఒప్పించేందుకు నేను ప్రయత్నిస్తున్నాను.

శ్రీ ఎ. పి. జైన్ (ఇటీవల రాజ్యసభకు ఎన్నికైన కేంద్ర ప్రభుత్వ మాజీ మంత్రి) సంస్థానాధీశులకు ప్రభుత్వం(ప్రత్యామ్నాయ ప్రతిపాదనలేవైనా చేసిందా? అని అడిగారు.

శ్రీ చవాన్: క్రితంసారి 1967 డిసెంబరు మాసంలో సమావేశమైనప్పుడు, అఖిల భారత కాంగ్రెసు సంఘం తీర్మానాన్ని ప్రభుత్వం అమలు చేయదలచుకున్నదని నేను వారికి వివరించాను. వారికి అది అంత ఆనందదాయమైన విషయం కాకపోవడంసహజమే. ఈ విషయమై సంప్రదింపులు జరిపే అధికారం తమకు లేదనీ, తమ సంస్థానికి ఈ విషయం తెల్పి, వర్తమానం పంపుతామనీ అన్నారు. ఈ వ్యవహారం అక్కడి వరకు వచ్చి ఆగింది.

ఆ మీదట శ్రీ భూపేశ్‌గుప్తా మాట్లాడుతూ, ఒక్క సంవత్సరం జాప్యం జరిగిందు. 4నర కోట్ల నష్టం అవడంలేదా అనీ, తాము నోటు చేసిన ఎ. ఐ. సి. సి. తీర్మానాన్ని అమలు చేయడంలో "బుద్ధి పూర్వకంగా జాప్యం చేస్తున్నారు"న్న ఆరోపణకు దేశీయాంగమంత్రి గురికావడం లేదా అని అడిగారు.

శ్రీ చవాన్: కాంగ్రెసు పార్టీ అంతరాత్మను కాపాడడానికి శ్రీ భూపేశ్‌గుప్తా ప్రయత్నిస్తున్నందుకు ఆనందిస్తున్నాను.

శ్రీ గుప్తా: కాంగ్రెసు పార్టీ అంతరాత్మకు స్థితి స్థాపకత్వం హేచ్చు. దానిని నేను కాపాడలేదు.

దీనిని (భరణాల రద్దు ప్రతిపాదనను) సంస్థానాధీశుల చేత ఒప్పించే నిమిత్తం వారితో సంప్రదింపులు జరపాలని ప్రభుత్వం భావిస్తోందని శ్రీ చవాన్ తెల్పారు. "ఇందుకు కొంత సమయం పట్టుతుందని నాకు తెలుసు. అయినప్పటికీ అది ప్రయోజనకరమైన పని అవుతుంది. కాంగ్రెసు పార్టీ, సాధనానికి కూడా అత్యంతంగా సమంగా ప్రాముఖ్యం ఇస్తుంది" అని వివరించారు.

ఎ. ఐ. సి. సి. తీర్మానం అమలు కాకుండా చూచేందుకు మంత్రి వర్గంలోని "రాజులు, మహారాజులు" ప్రభుత్వంపై ఎత్తిడితెస్తున్నారా అని, పార్లమెంటు ఆగస్టు మాసంలో సమావేశమయ్యేలోగా ఇదమిత్థంగా కొన్నిచర్యలు తీసుకోనలసిన దేశీయాంగమంత్రి పనిగా ఇస్తారా అని శ్రీ ధారియా అడిగారు.

శ్రీ చవాన్ ఇందుకు ప్రత్యుత్తరమిస్తూ, శ్రీ ధారియాకు అందిన సమాచారం లేనందుకు ఈ విషయంలో మంత్రి వర్గంలో ఎలాంటి అభిప్రాయ భేదాలు లేవు. "నా పై ఎలాంటి వత్తిడి రావడం లేదు"నీ తెల్పారు.

విశాఖ, హైద్రాబాద్‌ల మధ్య రోజువారీ విమాన సర్వీస్

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మే 1 : తిరుపతిలో ఏర్పాటు చేయదలచిన విమానాశ్రయంపై తిరిగి సర్వే జరుగుతుందని ఇండియన్ ఎయిర్‌లైన్స్ ప్రాంతీయ మేనేజరు శ్రీ కలేవాలా, వాణిజ్య మేనేజర్ శ్రీ ఇసి. పాల్‌లు నేడు విలేఖరులకు తెలియజేశారు.

రాజమండ్రిలో ప్రస్తుతం ఉన్న విమానాశ్రయాన్ని అభివృద్ధి చేయటంపట్ల రాష్ట్ర ప్రభుత్వం శ్రద్ధవహిస్తే రాజమండ్రిలో విమానాలను నిలిపే పీలు కలుగుతుందనికూడా వారు పేర్కొన్నారు.

అవసరమైన సిబ్బంది, ఇతర సౌకర్యాలు లభిస్తే, ఇప్పుడు వారానికి అయిదు రోజులు నడుస్తున్న విశాఖపట్నం, హైదరాబాద్ విమాన సర్వీసును వారానికి ఏడు రోజులలోనూ త్వరలో నిర్వహించేటానికి పీలుకలుగుతుందని వారు చెప్పారు.

విజయవాడ హైదరాబాద్‌ల నుంచి వారానికి రెండు సార్లు విమానాలు నడిపే పీలు కలదని కూడా వారు సూచనగా తెలిపారు.

రేణిగుంటకు మూడు మైళ్ల దూరంలో తిరుపతి విమానాశ్రయాన్ని నెలకొల్పుతారు. తిరుపతి కొండలకు ఇది ఎనిమిదిన్నర మైళ్ల దూరంలో ఉంటుంది.

తిరుపతి విమానాశ్రయానికి సుమారు ఒక కోటి రూపాయలు ఖర్చు అగలదనీ, కాష్ట్ర ప్రభుత్వము తగు శ్రద్ధవహిస్తే నిర్మాణం ప్రారంభించిన సంవత్సరంలోగా ఇది పూర్తి చేయవచ్చునని కూడా వారు తెలిపారు.

—:o:—

హైదరాబాద్‌లో మే దినోత్సవాలు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మే 1 : మే దినోత్సవాలు జరుపవలసిందిగా కార్మికులకు అఖిల భారతట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ యిచ్చిన పిలుపునుననుసరించి నేడు రాష్ట్రరాజధానిలో అనేక పూరేగింపులు జరిగాయి.

అనేక సరిశ్రమలు నెలకొనియున్న సనత్‌నగర్ ప్రాంతంలో నేటి ఉదయం నుండి కార్మికులలో ఉత్సాహం వెల్లివిరిసింది.సింగరేణి (డ్రస్) కర్మాగారంలో కార్మిక సంఘం ప్రధానకార్యదర్శి శ్రీఇదిరిజూ పతాకాన్ని ఎగిరవేశారు. భారత్ భారీ విద్యుత్ కర్మాగారంలో కార్మిక సంఘ కార్యదర్శి శ్రీ ఎం. సుదర్శనం పతాకాన్ని ఎగురవేశారు. ఉద్యోగులచేతనే కార్మికుల సంఘం ఒక పూరేగింపును తరిపింది.

అప్సెస్టాస్ సంస్థలోనూ, ఆంధ్ర ఎలక్ట్రికల్ సంస్థలోనూ, కృష్ణ ఇంజినీర్స్ లోనూ యిలువంటి ఉత్సవాలే జరిగాయి.

ప్రభుత్వ ప్రయివేటు రంగాలలోని సంస్థలలో పని చేస్తున్న ప్రమోగులు ఆ తరువాత ఒక చోట పూరేగింపుగా నారాయణగూడలోని అఖిలభారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ వారు దగ్గరకు వెళ్లి సమావేశమయ్యారు. అచ్చట రాష్ట్ర సంఘం అధ్యక్షుడు శ్రీ జి. వెంకటస్వామి (ఎం. పి.) పతాకాన్ని ఎగురవేశారు. ఆ తరువాత జరిగిన బహిరంగసభలో శ్రీ వెంకటస్వామి ప్రసంగిస్తూ, కార్మికులు క్రమశిక్షణను,నమ్మకతనం ప్రదర్శించేందుకు పూనుకోవలసి నిలుపుతారు.

వేతన నిర్ణాయక సంఘాల నివేదికల విషయంలోనూ, నివేదికల అమలు విషయంలోనూ జరుగుతున్న జాప్యాన్ని ఇదివరకు నిశితంగా విమర్శించారు. ప్రభుత్వం లూ వెనుకంలో తగు చర్యలు తీసుకోవడంకు కూడా ఆయన విమర్శించారు.

ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్‌కు అనుబంధంగావున్న సంస్థలు మాత్ర మే మే దినోత్సవాన్ని జరుపుకొన్నాయి.

సుల్తాన్ బజారులో జరిగిన ఒక సభలో కార్మికనాయకులు శ్రీ మగ్దూమ్‌మొహిద్దీన్, శ్రీ సత్యనారాయణరెడ్డిలు ప్రసంగిస్తూ వియత్నామ్ (వియత్నాం)పై జరుగుతున్న పోరాటంలో కార్మికులు సమైక్యంగా వుండాలని అన్నారు.

మద్రాస్‌లో ఎలెక్ట్రిక్ రైలుబండ్లఢీ

— 77 మందికి గాయాలు

మద్రాసు, మే 1:

ఈ ఉదయం 7_15 గంటలకు బీచ్‌స్టేషనుకు వెడుతున్న ఒక ఎలెక్ట్రిక్ రైలుబండి తాంబరం వెడుతుం ఒక ఎలెక్ట్రిక్ ఇంజన్‌తో ఎగ్మోర్‌స్టేషన్ సమీపాన ఢీకొనడంతో 77 మంది ప్రయాణీకులు గాయపడ్డారు.

గాయపడిన వారినందరినీ చికిత్స నిమిత్తం పెరంబూర్ రైల్వేఆస్పత్రికితీసుకువెళ్లేముందు ఎగ్మోర్ రైల్వే డిస్పెన్సరీలో ఉంచి ప్రథమ చికిత్స చేశారు.

వీరిలో ఆరుగురికి మిదహ మిగతావారందరికీ తగిలిన గాయాలు స్వల్పమైనవనీ ఆ ఆరుగురికైనా ఎముకలు విరగడమో పండ్లు పూడడమో జరిగిందనీ, వారందరికీ ప్రమాదమేమీ లేదనీ రైల్వే ఉన్నతాధికారి ఒకరు తెల్పారు.

గాయపడిన వారిలో రెండు ఇంజన్లడ్రైవరులు, బండిగార్డు ఉన్నారు.

ప్రమాదం సంభవించినప్పుడు ఎలెక్ట్రిక్ రైలుబండి తాంబరంనుంచి బీచ్‌కి వెడుతున్నదనీ, ఎలెక్ట్రిక్ ఇంజను ఒక చెక్‌వాన్‌తో ఎగ్మోర్‌నుంచి తాంబరానికి వెళ్లడానికి సిద్ధంగా ఉన్నదనీ తెలిసింది.

ఈ ప్రమాదం అంత తీవ్రమైనది కాదనీ, రెండు రైలు బండ్లకు అయ్యే నష్టం సంభవించలేదనీ రైల్వే అధికారి ఒకరు చెప్పారు.

పెరంబూర్ ఆస్పత్రిలో చేర్చబడిన క్షతగాత్రులలో సుమారు 40 మందికి చికిత్స చేసి అప్పుడే ఇళ్లకు పంపివేశారనీ, మిగతావారిని రేపు పంపడం జరుగుతుందనీ కూడా ఆయన తెలియజేశారు.

ప్రస్తుతం లక్నోలో కేంద్ర యాంత్రిక సమస్యాల శాఖ ఆధ్వర్యంలో పని చేస్తున్న రైల్వే భద్రత అదనపు కమిషనర్ ఈ ప్రమాదాన్ని గూర్చి విచారణ జరుపుతారు.

గాయపడినవారికిరు 25 నుంచి రు. 200 వరకు ఎక్స్‌గ్రేషియా చెల్లింపులు మంజూరు అయ్యాయి.

EDUCATIONAL

Account Test Andhra Pradesh Questions / Answers & Summaries are available for Subordinate Officers Parts I, II Executive Officers. P. W. D. Zilla Parishad Tests. Prospectus Free. Apply Account Test Institute. Madras - 8.

ఏజంట్లు కావలెను

మాయిక్కు పౌడ్లు, ఇర్రులు మరియు కాలువలు విక్రయించుటకు ఏ విధమైన నష్టము లేక రు. 200—00 నుండి 300—00 వరకు సంపాదించండి. ఉచిత నమూనాలకు కొరకు నేడే వ్రాయండి.

Jagadish Weaving Factory
Civil Lines Ludhiana (P.B.)

వ్యాపారము

మా ప్రపంచ ప్రఖ్యాత రోమర్ గడియారము. లకు వీ. విరామసమయంలో ఆర్డరు సేకరించి నెలకు రు. 600 సంపాదించండి సగ ఉచిత షరతులకు: శాంపిల్ గడియారము. నకు (వాయండి : Taj Co (APT—88) P. Box 1383, Delhi—6.

వ్యాపారము

ప్రతిదినము విరివిగా విక్రయించు బదు నిత్యవాడక వస్తువులను విక్రయించుటకై ప్రతినిధులు లేని చోట ఏజెంట్లు, స్టాకిస్టులు వెంటనే కావలెను, నెట్టుపడికి తగిన మంచి ప్రతిఫలము ఆదాయము రాగలదు. అన్ని వివరాలు గలవు. నేడే వివరములకై మాకు వెంటనే వ్రాయండి.

P. B. No 3101 మద్రాస్—20.

ఇప్పుడు ఇండియాలోలభిస్తున్నది



మీరు కోరుకొనే "జపాన్" ఆల్‌వర్త్, 3 బ్యాండ్, పోర్టబుల్ ట్రాన్సిస్టర్. అందమైన పెట్టెలో అమ్మబడుచున్నది. నెలకు 15 హామీతో చెల్లించ వచ్చును. మొత్తం ఖరీదు రు: 300. స్పష్టమైన శబ్దమునకు పూచీ యివ్వబడును.

TOKYO SALES CO PORATION
(Branch LN) Hoshiarpur (India)

రాజమండ్రి మునిసిపాలిటి

టెండరు నోటీసు

టి నెం. 4/68 తేది 27—4—68

క్లోరిన్ సిలిండర్ల సరఫరా నిమిత్తము సీలు మోసిన టెండర్లు ఈ క్రింది సంతకపుదారు నికి 10-5-1968 సా. 4 గంటలలోగా చేరు నట్లు కోరబడుచున్నవి. ఇతర వివరములు మునిసిపల్ ఇంజనీర్ వద్దనుండి ఆఫీసు పని వేళలలో పొందవచ్చును. టెండర్లు పెడ్యూలు 9—5—68 తేదీ వరకు అమ్మబడును.

(సం) టి. హెచ్. రంగారావు
సెక్రటరీ.

WANTED

అగ్రికల్చర్ డిపార్టుమెంటులో అగ్రికల్చర్ ఫీల్డు మ్యాన్ II (గ్రేడుగన్నుక్రాస్ట్ యిన్‌స్ట్రక్టర్లు) పని చేసి నెల కి 130/— రూ. నుండి రూ 180 వరకూ జీతము సంపాదించుటకు అర్హతపొందే నిమిత్తం (ఆంధ్రప్రదేశ్, మద రాసు గవర్నమెంటుజరుపు పరీక్షలకు) V ఫారం, SSLC, HSC, మరియు పెట్రిక్యులేషన్ పాస్ లేక ఫెయిల్ అయిన మరియు 23 ఏండ్లకు మించకుండ వుండు అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. ఉద్యోగం గ్యారంటీ స్కాలర్‌షిప్ మరియు హాస్టల్ అనుకూలములు కలవు. ట్రయినింగు కాలము కనిష్టము 6 నెలలు. ప్రాస్పెక్టస్ మరియు అప్లికేషన్‌లకు రు 2/— M. O. చేయవలెను.

K. Nawabbushanam B.E, Principal, S. C. Engineering College, Bellary, Phone No. 507, Registered by the Government.

"పద్మ" అవార్డులు

వద్దనడం మా నెదిలేదు

చవాన్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30: కొందరువ్యక్తులు "పద్మ" అవార్డులను బిరుదులకు మళ్లే వినియోగించుకున్నప్పటికీ, ఆ అవార్డులను ఇచ్చే అధికారాన్ని విరమించుకోవాలని ప్రభుత్వం సంకల్పించలేదని దేశీయాంగ మంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు లోక్ సభలో తెల్పారు.

దేశానికి కొందరు వ్యక్తులు చేసిన సేవలను ప్రభుత్వం ప్రశంసిస్తున్నదని సూచించడమే ఈ అవార్డుల లక్ష్యమనీ, వీటిని బిరుదులని భావించడం కేవలం పొరపాటనీ కూడా ఆయన అన్నారు.

శ్రీ గిరిరాజ్ సింగ్ ప్రతిపాదించిన సవరణ తీర్మానానికి శ్రీ చవాన్ ప్రత్యుత్తరమిస్తూ, రిపబ్లిక్ దినోత్సవం నాడు పద్మ అవార్డులను ప్రకటించిన దరిమిలా, ఆ అవార్డులు పొందిన వారో, తదితరులో వాటిని బిరుదులుగా వాడుకొనడం ప్రభుత్వ దృష్టికి వచ్చిందని తెల్పారు. లలిత కళలు, విజ్ఞాన శాస్త్రం సాహిత్యం ఇత్యాది రంగాలలో వ్యక్తులు చేసిన సేవకు గుర్తింపుగా "పద్మ" అవార్డులు ఇస్తున్నట్లు చెప్పారు.

ఈఅవార్డులను బిరుదలకుమళ్లే, వాడుకొనరాదని ప్రభుత్వం అప్పుడప్పుడు పత్రికా ప్రకటన ద్వారా ప్రజలకు తెలియ జేస్తూ ఉన్నదనీ, 1968 ఏప్రిల్ 17వ తేదీనకూడా అలాంటి ప్రకటనను జారీ చేయడం జరిగిందనీ దేశీయాంగ మంత్రి తెల్పారు. అవార్డులు పొందిన కొందరు వ్యక్తులు కూడా ఈసలు విషయం తెలియక కాబోలు అవార్డును బిరుదానికి మళ్లేవాడుకున్నారనీ, ఇలాంటి సందర్భాలు ప్రభుత్వ దృష్టికి వచ్చినప్పుడు, అవార్డులను తమ పేర్ల ముందు తగిలించుకోరాదని అయా వ్యక్తులకు తెలియ చేయడం జరిగిందనీ వివరించారు.

—:o:—

భారతీయ మండలి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30: ఆఫ్రికా సంబంధమైన భారతీయ మండలి నూతన భవనానికి ఇథియోపియా చక్రవర్తి హెయిలీసెలాసీ నేడు శంకుస్థాపన చేశారు.

ఆఫ్రికా, ఆసియా ప్రజల పరస్పరం సంబంధాలను దృఢతరం చేసుకోవాలనే ఆకాంక్షకు ఇది ఒక నిదర్శనం అని శ్రీ సెలాసీ అభివర్ణించారు.

తంతితపాలాశాఖ

ఆకోనిలో 1వ టెలిఫోన్ నివాస గృహములు 4న్ను II వ టెలిఫోన్ నివాస గృహములు 8 న్ను (1వ ఫేజు) నిర్మించుటకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, సివిల్ డివిజన్, (పిళిటి) హౌస్ నెం: 3.4.829, బర్కట్‌పుర, హైదరాబాద్—27 (ఎ.పి. నారాయణ్ సింగ్ అయిటం రేటు టెండర్లు 6—5—68 తేదీ వరకు అందుకొనబడును. ఎస్టిమేటు విలువ రూ— 1,05,195. టెండరు ఫారము ఖరీదు రు. 10 ఇతర వివరములకు 17—4—68 24—4—68 తేదీలు గల ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడవలెను. cavp710(20)/68

వరి, ద్రాక్ష వ్యవసాయదార్లకు మంచి వార్త

వరి సాగుకు, ద్రాక్ష తోటలకు, చెరకు, కూరగాయల తోటలకు సరసమైన ధరలకు శ్రేష్ఠమైన మొదటి తరగతి ఎరువులభించును ఆలస్యం నిరాశ చెందకుండ మా ఆర్డర్లను వెంటనే బుక్ చేయండి. ఇతర వివరములకు ఈ క్రింది సంతకపుదారుని ఏ రోజు అయినను ఆఫీసు పని వేళలలో సంప్రదించవచ్చును.

కమర్షియల్ మేనేజర్.
ది నిజాం షుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్ "షుక్కర్ భవన్,"
హైదరాబాద్—4.
టెలిఫోన్:— 33485 (3 లైన్లు)

పాలూరు గ్రామ పంచాయతీ, పశ్చిమ గోదావరి జిల్లా

టెండరు నోటీసు

తేది 10—5—68 సం.రం శుక్రవారం సాయంకాలం 4 గం. వరకు పాలూరు పంచాయతీ ఆఫీసులో సదరు పంచాయితీ సర్పంచ్ గారిచే ఈ దిగువ చూపబడిన పనుల నిమిత్తం, సీలువేసిన టెండర్లు తీసికొనబడును. ప్రతి టెండరుదారు సదరు ఆఫీసునందు ఆయా అంబుములకు ధరావతులు చెల్లించి రశీదును టెండరుకు జతపర్చి నిర్ణీతమైన కాలములో దాఖలు చేయవలెను. సదరు టెండర్లు అదే రోజున సాయంత్రం 4.30గంటలకు హాజరైన టెండరుదార్ల సమక్షమున తెరువబడును. మిగిలిన వివరములు ఆఫీసునందు తెలిసికొనవచ్చును.

వరుస నెం.	పని వివరము	ఎస్టిమేటు మొత్తం	చెల్లించవలసిన ధరావతు
		రు.	రు.
1.	క్రొత్తచెరువు నుండి హైవేస్ రోడ్డు వరకు మెటల్ రోడ్డు రిపేరు చేయుట.	5000	250
2.	శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయం వద్ద నుండి క్రొత్త చెరువు వరకు మెటల్‌రోడ్డు రిపేరు చేయుట.	2570	128
3.	సుబ్బారావుపేటలోని కొన్ని వీధులకు డ్రైరీ రబ్బిష్ వేయుట.	1800	90
4.	హరిజనవాడలోని 2 వీధులకు క్వారీరబ్బిష్ వేయుట.	800	40
5.	RSNO. 120 లో ఒక బోర్ హోల్ కెత్తు పక్కా రెట్టింగ్ కట్టుట.	3000	150
6.	RSNO. 82/1లో ఒక బోర్ హోల్ కెత్తుపక్కా రెట్టింగ్ కట్టుట.	3000	150
7.	RSNO. 65/7 (ఎ) లో ఒకబోర్ హోల్ కెత్తు పక్కా రెట్టింగ్ కట్టుట.	3000	150
8.	RS NO. 65/7 (బి)లో ఒక బోర్‌హోల్ కెత్తు పక్కా రెట్టింగ్ కట్టుట.	3000	150

పాలూరు, 30—4—68. } (సం) అల్లూరి వెంకటసుబ్బరాజు, సర్పంచ్.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Radhakrishna at the Andhra Patrika Press' Gandhi Nagar, Vijayawada-3. Editor: S. Sambhu Prasad Phone: Vijayawada 5667, 5226.

సంపదదాచినవారిపై కఠిన చర్యలు: మొరార్జీ సమర్థన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30: సంపదను దాచిపెట్టిన వారిపై కొత్తగా విధించనలచిన తీవ్ర నేరం జరిమానాలను కేంద్ర ఆర్థికమంత్రి, ఉప ప్రధాని అయిన శ్రీ మొరార్జీ దేశాయ్ సమర్థిస్తూ, సన్నని ఎగవేతి నిరోధానికై తీసుకొనదలచిన చర్యలలో యిది మొదటి మెట్టు మాత్రమేనని నేడు పేర్కొన్నారు.

ఆర్థిక బిల్లుపై లోక్‌సభలో జరిగిన చర్చకు శ్రీ దేశాయ్ సమాధానం చెబుతూ, పన్నుల ఎగవేతను నిరుత్సాహపరచి వీలైనంత త్వరకు సమాజాన్ని సంక్షేమం చేయటానికే తాము ప్రయత్నిస్తున్నట్లు వివరించారు.

సంపదను దాచిపెట్టాలని, ప్రయత్నించే వారిపై విధింపబడిన జరిమానా చాలా ఎక్కువేకాకుండా క్రూరంగాకూడా ఉన్నట్లు, శ్రీ దేశాయ్ అంగీకరించారు. అయితే పన్నులు ఎగవేసేవారు తమపై పడే జరిమానా పన్ను ఎగవేతవలన పొందేలాభంకంటే ఎంతోహెచ్చుగా నున్నదని తెలుసుకోనేటట్లు, చేయకపోతే పన్ను ఎగవేత నిలువరించటం కష్టతరమని ఆయన అన్నారు.

ఎస్టేజు సుంకానికి సంబంధించినంతవరకు ఎవరికి వారే ఆస్తి మదింపుచేసే అవకాశాన్ని శ్రీ దేశాయ్ సమర్థిస్తూ, ఇటువంటి సందర్భాలలో ఎగవేత ఉంటే తీవ్ర జరిమానాలు విధింపబడగలవనీ, ఒక్కొక్కసారి ఫ్యాక్టరీలను స్వాధీనం స్వాధీనంపర్చుకొనేంత తీవ్ర శిక్ష విధింపబడగలదనికేంద్రఆర్థికమంత్రి అన్నారు.

సుంకాలలో ఎటువంటి సడుపాయాలను ఆయన ప్రకటించలేదు.

శ్రీ దేశాయ్ సమాధానం చెప్పిన తర్వాత ఆర్థిక బిల్లును పరిశీలించాలనే తీర్మానాన్ని సభవారు ఆమోదించారు.

బిల్లుపై క్లాజువారీ చర్చ రేపు ప్రారంభం కాగలదు.

ఎస్టేజుసుంకం విషయం ఆదాయాన్ని ఎవరికివారు ప్రకటించే సహకరించిన పన్ను ఎగవేత అవకాశాలను తగ్గించడానికి ఏ విధంగా చర్యలు తీసుకుంటున్నదీ శ్రీ దేశాయ్ వివరించారు.

కొత్త పథకం ప్రకారము ఎస్టేజు సిబ్బందిలో కొందరు సిగులుగా తేలితే చేయగలిగినదీ ఏమిలేదనీ, అయితే మిగులు సిబ్బందికి ఉద్యోగాలు చూపటానికి మాత్రం తాము కృషి చేయగలమని శ్రీ దేశాయ్ అన్నారు.

శ్రీ మధులిమాయే చెప్పిన బి.ఇ.ఎస్.సి., మరో మూడు నాలుగు కేసుల విషయమై ప్రభుత్వము వీలైనంతవరకు చర్యలు తీసుకొనగలదని ఆర్థికమంత్రి తెలియజేశారు.

పన్ను, సుంకాల చెల్లింపు విషయంలో ప్రాసిక్యూషన్‌లు చేయవలసిన సమయాలన్నింటిలో ప్రభుత్వము చర్యలు తీసుకుంటూనే ఉన్నది. 1964—65లో ఈ విధంగా 15 ప్రాసిక్యూషన్‌లు 1966—67, 1967—68 సంవత్సరాలలో, నాలుగేసి ప్రాసిక్యూషన్‌లు జరిగాయి అని శ్రీ దేశాయ్ వివరించారు. ప్రాసిక్యూషన్‌ల విషయంలో న్యాయస్థానాలలో శిక్షలు విధించేయటం కష్టతరంగా ఉన్నది. అందుచేత ప్రాసిక్యూషన్‌ల ప్రారంభించేటప్పుడు జాగ్రత్త వహించవలసి వున్నదని ఆయన పేర్కొన్నారు.

—:o:—

నిజలింగప్ప వారసుని ఎన్నిక

బెంగుళూరు, ఏప్రిల్ 30: మైసూరు శాసనసభ కాంగ్రెసుపార్టీ కొత్త నాయకుని ఎన్నికకై శాసనసభ కాంగ్రెసుపార్టీ సమావేశాన్ని మే 20 నుండి 25 లోపున ఏదో ఒక తేదీన ఏర్పాటుచేయబోతున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప నేడు పేర్కొన్నారు.

శాసనసభా కాంగ్రెస్‌పార్టీ నాయకుడుగా ఎవరు ఎన్నిక కాగలరని ప్రశ్నించగా అది పార్టీ తేల్చుకొనవలసిన సమస్య అని శ్రీ నిజలింగప్ప అన్నారు.

శ్రీ బి.డి. జెట్టికి కేంద్రంలో మంత్రి పదవి ఇవ్వవలసినదిగా మీరు ప్రధానిని కోరినట్లు వచ్చిన వార్తపై ఏమి చెబుతారు?" అని ఒక విలేకరి అడుగగా, ఆ వార్త వచ్చిన విలేఖరికి ఎంతో ఎక్కువ పూహాశక్తి ఉన్నట్లు తోస్తున్నది అని శ్రీ నిజలింగప్ప అన్నారు.

—:o:—

విజయవాడలో పాలరేటు పెంపు

మే 1 నుంచి లీటరు 1 రూపాయి

విజయవాడ, ఏప్రిల్ 30: మే 1వ తేదీ నుండి ప్రభుత్వ పాల సరఫరా పథకంవారు కార్డులమీద సప్లయిచేసే పాల రేటు 0.94 పైసలనుండి 1 రూపాయికి ప్రభుత్వమువారిచే పెంచబడినట్లు పాలసరఫరా పథక అసిస్టెంట్ పాల పంపిణీ అధికారి ప్రకటిస్తున్నారు.

పాల కార్డు కలిగివుండి ప్రతిరోజూ పాలు తీసుకుంటున్నవారు తమ పాలకార్డులను ఆయా కేంద్రాలలో ఉదయం 9 గంటలనుండి 11 గంటలలోపల రెన్యూ చేయించుకోవాలనికూడా ఆ ప్రకటనలో పేర్కొన్నారు. పాల ఉత్పత్తిదారులు సక్రమంగా పాలసరఫరా చేసేందుకు ప్రోత్సహించడానికిగా పాలసరఫరాపథకం అధికారులను లమ్మే రేటును మే 1 నుండి లీటరుకు ఇదివరకటి రేటుకన్నా 8 నుండి 12 పైసలుదాకా పెంచాని అంగీకార, పేపరో పాలసరఫరాను ప్రత్యేకంగా ప్రత్యేకంగా లీటరు 2 పైసలు ఎక్కువ ఇవ్వటానికి ప్రభుత్వం నిశ్చయించిందని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

చెన్నారెడ్డి స్టే దరఖాస్తు

హైకోర్టులో విచారణప్రారంభం

హైదరాబాద్, ఏప్రిల్ 30: రాష్ట్ర శాసనసభకు తమఎన్నిక చెల్లదంటూ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై స్టే ఇవ్వవలసిందని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు బెంచిముందు మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ చెన్నారెడ్డి దాఖలుచేసిన దరఖాస్తుపై నేడు విచారణ ప్రారంభమైంది.

ఉభయపక్షాలనుంచి ప్రాథమిక వాదనలను విన్న అనంతరము, న్యాయమూర్తి విచారణను రేపటికి వాయిదా వేశారు.

రాజ్యసభ సభ్యునిగా తాము ప్రమాణస్వీకారం చేయడానికి వీలుగా ఈ స్టే ఇవ్వవలసినదనీ, లేకపోతే తమకు తీరని నష్టం కలుగుతుందనీ శ్రీ చెన్నారెడ్డి తరపున వాదించారు.

అయితే శ్రీ చెన్నారెడ్డి రాష్ట్ర శాసన సభలోగాని, రాజ్యసభలోగాని సభ్యులుగాదనీ అందువల్ల హైకోర్టు తీర్పు అమలుపై స్టే ఇవ్వనలసిన అవసరములేదనీ ప్రతివాది శ్రీ రామచంద్రరావు తరపున వాదించారు.

యు పి. విధాన పరిషత్ ఎన్నికలు

8 స్థానాలలో 7 కాంగ్రెస్ కైవశం

లక్నో, ఏప్రిల్ 30: ఉత్తరప్రదేశ్ విధాన పరిషత్‌కు స్థానిక సంస్థల నియోజకవర్గాల నుండి జరిగిన ఎన్నికలలో ఎనిమిది స్థానాలలోనూ ఏడింటిని కాంగ్రెసు గెలుచుకున్నది. ఒక స్థానం భారతీయ క్రాంతిదళ్ గెలుచుకున్నది.

శాంతిప్రయోజనాలకు అణుశక్తి వినియోగం: రష్యా, భారత దేశాల ఒప్పందం

బొంబాయి, ఏప్రిల్ 30: అణుశక్తిని శాంతిప్రయోజనాలకు వినియోగించే విస్తృత కార్యక్రమాలలో సహకరించుకునే ఒప్పందంపై భారత, రష్యాదేశాలు నేడు సంతకాలు చేశాయి.

ఈ ఒప్పందంపై రష్యా అణుశక్తి వినియోగ సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ బి. డి. తెలుంతోవ్, భారత అణుశక్తి సంఘం అధ్యక్షుడు డాక్టర్ విక్రమ్‌సారాభాయ్ సంతకాలు చేశారు. పై కార్యక్రమాలలో యీ రెండు సంఘాలు సహకారంతో పని చేస్తాయి.

అణుశక్తికి సంబంధించిన వివిధ రంగాలలో ప్రత్యేక నైపుణ్యం సంపాదించిన ప్రసిద్ధ సోవియట్ శాస్త్రజ్ఞుల ప్రతినిధి వర్గానికి డాక్టర్ మొరోఖోవ్ నాయకత్వం వహించారు. ఈ ప్రతినిధివర్గం భారత అణుశక్తి సంఘం అధ్యక్షునితో మనదేశంలోని, ట్రాంబేలోని భాభాఅణుశక్తి పరిశోధనా కేంద్రాన్ని బొంబాయి, తారాపూర్, బాడుగుడ, నంగల్ మద్రాసు, హైదరాబాద్‌లలోగల అణుశక్తి సంఘ యితర కేంద్రాలను చూస్తున్నారు.

గత సంవత్సరం ప్రారంభంలో డాక్టర్ విక్రమ్‌సారాభాయ్ రష్యా వెళ్ళినప్పుడు, ఉభయ దేశాల మధ్య సహకారం అమలుకుగల అవకాశాలను పరిశీలించేందుకు ఉభయ దేశాలనుంచి శాస్త్రజ్ఞుల పర్యటనలను ఏర్పాటు చేయాలని నిశ్చయించడం జరిగింది. దీని నిబట్టి భారత శాస్త్రజ్ఞుల బృందం ఒకటి యిటీవల రష్యాలో పర్యటించారు. మరో రెండు భారత బృందాలు సోవియట్ యూనియన్‌కు వెడతాయి.

సెలాసీ, ఇందిర తుది సంభాషణలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30: ఇథియోపియా చక్రవర్తి హెయిలీసెలాసీ, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడు 70 నిముషాలు చర్చలు జరిపి తమ రాయబార ప్రాధాన్యమైన సంభాషణలను ముగించారు. ఈ సమావేశంలో పలువురు నాయకులూ పాల్గొనలేదు.

నిన్న చర్చించిన పరస్పరం ఆసక్తిదాయకమైన విషయాలపై ఇంకా వివరమైన చర్చలు నేటి సమావేశంలో జరిగినట్లు తెలుస్తోంది.

పార్టీలకు రంగుపెనీల విరాళాలపై నిషేధం

బిల్లు ప్రతిపాదనకు కేంద్రం నిర్ణయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30: రాజకీయ పార్టీలకు వ్యాపార సంస్థలు విరాళాలు యివ్వటాన్ని నిషేధిస్తూ ఒక శాసనాన్ని ప్రతిపాదించటానికి కేంద్రప్రభుత్వం నేడు నిశ్చయించింది.

కేంద్రమంత్రివర్గం నేడు కేంద్ర పారిశ్రామికాభివృద్ధి శాఖ తయారు చేసిన బిల్లుపై సంతకం చేయగా రాష్ట్రపతి [illegible]

చెట్టుకు ట్రక్కు ఢీ: 19 గురు మృతి

వారణాసి, ఏప్రిల్ 30: అజాంఘర్ జిల్లాలోని దోహరీఘాట్‌కు సమీపాన 2 మైళ్ల దూరంలో ఎదిగిన ఒక చెట్టుకు ట్రక్కు ప్రమాదంలో సమీపాన బృందానికి చెందిన 19 మంది చనిపోయారనీ, 26 మంది గాయపడ్డారని నేటిరాత్రి ఇచ్చిన అందిన సమాచారంవలన తెలుస్తున్నది.

ఖాలీగాడ్ నుండి బర్హల్‌గంజ్‌కు సమీపాన బృందాన్ని తీసుకుని వెడుతున్న ట్రక్కు ఒక చెట్టుకు ఢీకొని, తిరగబడి ఒక గుంటలో పడిపోయింది.

అక్కడికక్కడే నలుగురు చనిపోయారనీ, ఆసుపత్రికి తీసుకువెళ్లేదారిలో నలుగురు చనిపోయ్యారనీ, అజాంఘర్‌లో సివిల్ ఆస్పత్రిలో అయిదుగురు చనిపోయ్యారనీ తెలుస్తున్నది.

ట్రక్కులో సుమారు 60 మంది ప్రయాణం చేశారట.

—:o:—

ఫ్రెంచి ప్రయాణికుని నుండి 25 కిలోల బంగారం స్వాధీనం

బొంబాయి, ఏప్రిల్ 30: టెహరాన్ నుండి ఇరానా ఎయిర్‌లైన్స్ విమానంలో శాంతాక్రూజ్ విమానాశ్రయంలో దిగిన ఒక ఫ్రెంచి ప్రయాణికునివద్దనుండి అధికారులు 25 కిలో గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు.

పట్టుబడిన బంగారం సుమా 3.75 లక్షల రూపాయలని భావిస్తున్నారు.

ఇరాన్‌లో తీవ్ర భూకంపం

35 మంది మృతి

టెహరాన్, ఏప్రిల్ 30: పశ్చిమఇరాన్‌లో నిన్నరాత్రి సంభవించిన తీవ్ర భూకంపంలో కనీసం 35 మంది చనిపోయి వుంటారనీ, అనేకమంది గాయపడి వుంటారనీ అధికారులు నేడు ధృవీకరించారు.

నిన్నరాత్రి 11.30 గంటలకు 12 గ్రామాలలో భూమికంపించిందట. ఇళ్లిలా క్రింద యింకా కొన్ని శవాలు కనిపించవచ్చునని భావిస్తున్నారు.

తిమ్మారెడ్డి వ్యాఖ్య: మేగనలోక్‌సభ చర్చ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30: హరిజనులను గురించి ఆంధ్రవ్యవసాయశాఖ మంత్రి శ్రీ తిమ్మారెడ్డి చేసినట్లు చెప్పబడుతున్న వ్యాఖ్యానంపై లోక్‌సభ మే 6వ తేదీన చర్చ జరుపుతుంది.

ఈ చర్చ జరిగే సమయాన్ని గురించి సభాపతి శ్రీ సంజీవరెడ్డి నేడు పార్లమెంటులోని వివిధ వర్గాల నాయకులతోను సంప్రదించారు. నాలుగవ తేదీనగాని, పదవ తేదీనగాని చర్చ జరపాలని ప్రకటన జేసిన అనంతరం యీ చర్చ జరపాలని యీ నాయకులు లభిపాయపడ్డారు.

నిజలింగప్ప వ్యాఖ్య

బెంగుళూరు, ఏప్రిల్ 30: ఆరోపణలు చేయబడిన వ్యక్తికి తనవాదాన్ని చెప్పుకొనే అవకాశం యివ్వకుండా నిర్ణయాలు చేయడం తప్పు అని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప నేడు ఇక్కడ అన్నారు.

హరిజనులను గురించి ఆంధ్రవ్యవసాయ మంత్రి శ్రీ తిమ్మారెడ్డి చేసినట్లు చెలువడిన వ్యాఖ్యానంపై అభిప్రాయాన్ని గురించి అడుగగా శ్రీ నిజలింగప్ప పై విధంగా చెప్పారు.

ఢిల్లీనుంచి తాము బెంగుళూరుకు తిరిగి వచ్చే మధ్యలో హైదరాబాద్‌లో శ్రీ తిమ్మారెడ్డిని, ఆంధ్రముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిని సంప్రదించాలనుకున్నామనీ. కానీ ఉభయులూ రాజధానిలో లేరని ఆయన చెప్పారు.

శ్రీ తిమ్మారెడ్డి యీ ఆరోపణను యిది వరకే ఖండించారని, ఆయనతో తాము మాట్లాడ కుండా ఏమీ చెప్పలేమని శ్రీ నిజలింగప్ప అన్నారు.

తిమ్మారెడ్డిని బర్తరఫ్ చేయాలి

ప్రధానికి 30 మంది ఎం. పి. ల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30: నేడు 30 మంది పార్లమెంటు సభ్యులు ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధిని కలిసికొని, ఆంధ్ర వ్యవసాయశాఖ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డిని బర్తరఫ్ చేయాలని కోరారు. ప్రధానిని కలిసి కొన్ని పార్లమెంటు సభ్యులలో చాలా మంది హరిజన, గిరిజన సభ్యులు.

శ్రీ తిమ్మారెడ్డి చేసినట్లు చెలువడిన వ్యాఖ్యను యీ సభ్యులు తీవ్ర లభ్యంతరం తెలిపారు. జనసంఘ్ పార్టీ స్థానంలో కాంగ్రెస్ పార్టీ, ఆంధ్రమంత్రిపై తీవ్రచర్య తీసుకోవాలని కోరారు.

చెలువడిన తరగతుల ఆర్థిక పరిస్థితి మెరుగు పరచడానికి సత్వర చర్యలు తీసుకో [illegible]

రాజ్యాల మధ్య వైవిధ్యాన్ని మైత్రికి వినియోగించాలి

శ్రీ హైలీసెలాసీ సూచన: కాశ్మీర్‌పై పాక్ వాదనను పరోక్షంగా ఖండన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30: భారతి ఉప ఖండంలో ప్రత్యేకించి గుర్తించదగు అంతర్ రాజ్యాల సంబంధాలకు సంబంధించి ఒక సిద్ధాంతాన్ని ఇథియోపియా చక్రవర్తి శ్రీ హైలీ సెలాసీ నేటి సాయంకాలం పార్లమెంటు ఉభయసభల నుద్దేశించి చేసిన ప్రసంగంలో ప్రతిపాదించారు

ఆయన ఇలా అన్నారు: "ఒక రాజ్యంలో, వారులలోగల వైవిధ్యాన్ని వాడ, మతం మున్నగువాటలోగల, వైవిధ్యాన్ని వినియోగించుకోడం, వాటి నడుమ బయటినుంచి రాజ్యంయొక్క జంతరంగిక వ్యవహారాలో జోక్యం చేసుకోడం చేయరాదు"

ఆఫ్రికాలో ఇథియోపియా ఉన్న పరిస్థితికి సంబంధించి శ్రీహైలీసెలాసీ ఈ ప్రతిపాదనను పేర్కొన్నప్పటికీ, పార్లమెంటు జనరల్‌లో సభ్యులు ఉన్న ఉభయ సభల సభ్యులుకూడా ఈ ప్రతిపాదనకు కాశ్మీర్ విషయంలో పాకిస్తాన్ వైఖరికీగల సంబంధాన్ని స్పష్టంగా గమనించారు. భారత ఉపఖండంలో భారత, పాక్ సంబంధాలలో పాకిస్తాన్ కాశ్మీర్‌పై మత ప్రాతిపదికమీద తనది అరడం బేసబబన్న విషయాన్ని శ్రీ హైలీసెలాసీ లను సిద్ధాంత ప్రతిపాదనలో ఉద్ఘాటించారన్నది స్పష్టం.

ఒక రాజ్యంలో ఉన్న వైవిధ్యాలను ఇతర రాజ్యాల ప్రజలలోను, ప్రభుత్వాలలోను సత్సంబంధాలుసడలనగాహన పెంపొందించేగా వినియోగించుకోవాలని ఆయన ఉద్ఘాటించారు.

రెండు దేశాల మధ్యగల వైవిధ్యాలలో సేలకలుండడాన్ని గమనించినట్లయితే వీటిని రెండు రాజ్యాల సమస్యలను సరిమైన దృక్పథంలో పరిశీలించ నిచి, సంబంధాలను పెంపొందించుకోడానికి వినియోగించుకోవచ్చునని ఇథియోపియా చక్రవర్తి వివరించారు.

తన దేశంలోనే ఉన్న పరిస్థితులను ఆయన సమీక్షించారు కాని ఇవి భారత ఉపఖండానికి, ప్రజలకుకూడా అనుగుణంగా వర్తిస్తాయి. అయితే తమ శంలో ఒక మెజారిటీ వర్గం ఒక మైనారిటీ వర్గాన్ని నొక్కి వేయడం లేదని ఆయన అన్నారు. శతాబ్దాలనాటి భాగస్వామ్యంలో ఇథియోపియన్‌లు తమ అందరి ప్రయోజనంకోసం పాటుపడ్డారని శ్రీ హైలీసెలాసీ పేర్కొన్నారు. "అందుచేత ఒక రాజ్యంలోఉన్న వైవిధ్యాలువైరానికి, అసంగీకారానికి కారణభూతాలు కావు" అన్నది స్పష్టం అని వారు వివరించారు.

డెన్మార్క్ నుండి భారత్‌కు 4 కోట్ల ఋణ సహాయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30: భారతదేశానికి డెన్మార్క్‌నుండి 4 కోట్ల క్రోనర్‌ల (రు. నాలుగు కోట్లు) సహాయం లభించగల ఒక ఒప్పందంపై నిన్న కోపెన్‌హాగన్‌లో సంతకాలు జరిగాయి.

ఈ ఋణంపై వడ్డీవుండదు. 25 సంవత్సరాల లోపుగా భారతదేశం ఈ మొత్తాన్ని తిరిగి చెల్లించవలసి వుంటుంది. మొదటి ఏడు సంవత్సరాల కాలంలో ఏమీ చెల్లించనవసరంలేదు. ఇంతవరకు డెన్మార్క్ భారతదేశానికి 13 కోట్ల 50 లక్షల క్రోనార్‌ల ఋణంగా యిచ్చింది.

లోక్ పాల్ ఏర్పాటు శాసనం

కేంద్ర మంత్రివర్గం ఆమోదం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30: కేంద్రమంత్రులు, కేంద్ర ప్రభుత్వ కార్యదర్శులపై వచ్చిన అవినీతి ఆరోపణలను దర్యాప్తు చేయటానికి లోక్‌పాల్‌ను ఏర్పాటు చేయటానికి మసాయిదా శాసనాన్ని నేడు కేంద్ర మంత్రివర్గం ఆమోదించింది.

ఈ శాసనాన్ని పార్లమెంటు ప్రస్తుత సమావేశాలలోనే ప్రతిపాదిస్తారు.

ఈ శాసనం రాష్ట్రాలకు వర్తించదు. అయితే లోకేపాల్ సేవలను వినియోగించుకొనాలనే రాష్ట్రాలకు యిది వర్తించే అవకాశం కలుగుతుంది.

విజయవాడ, ఏప్రిల్ 30: ఈ రోజు అర్ధరాత్రినుండి మే 15వ తేదీ అర్ధరాత్రి వరకు విజయవాడపట్టణ సరిహద్దులలో ఎవ్వరు ముందుగా పర్మిషన్ తీసుకోనిదే పూరేగిలపులుగాని, బహిరంగసభలుగాని జరపడానికి వీలులేదని, మెగాఫోనులు, లౌడ్‌స్పీకర్లు వాడకూడదని నిషేధిస్తూ ఈ రోజు ఇక్కడ పట్టణ పోలీసు డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీ డి.ఎన్. నరసింహమూర్తి 1861 పోలీసు చట్టం 5లోని 30వ సెక్షన్ క్రింద నోటీసు జారీచేశారు.

[illegible] అత్యావశ్యక న

ప్రకటన

మాక్లయింటున్ను, రాజమండ్రి వాస్తవ్యులు అయిన ఎస్. నరసింహారావు గారు బెంగుళూరు, సంగం ప్రొడక్షన్సకు చెందిన శ్రీ ఎస్. రామమూర్తి గారి నుండి, "గజదొంగ" చిత్రం యొక్క ప్రదర్శన హక్కులు అన్నియు, సదరు చిత్రనిర్మాణము పూర్తి చేసి, దాని ప్రదర్శన మంతను విడుదల చేసి, అందువలన రాగల ఆదాయమును భుక్తపర్చుకొను అధికారమును పొందియున్నారు. సదరు చిత్రము మీద మరి యెవ్వరికీ, యెట్టి అధికారములు గాని హక్కులు గానిలేవు. ఎవరైనా పై హక్కుల విషయమై యెట్టి లావాదేవీలు జరిపిన తమ స్వంత బాధ్యతపై చేయగలరని హెచ్చరించడమైనది.

17—వి, జయపూర్ నగర్, మద్రాసు—6. } రే. వి. నరసింహారావు, అడ్వకేటు.

మోటారు సైకిల్ సోలో 350CC, ట్రయంఫ్ మాచ్‌లెస్, రాయల్ ఎన్‌ఫీల్డు, బుల్లెట్ స్టాండర్డ్, బి.ఎస్.ఎ., ట్రక్కులు 4×2 చెవర్లెట్, ఫోర్డ్, కంప్రెసర్, మారిస్, సింగిల్ బెడ్ ఫోర్డ్, బెడ్‌ఫోర్డ్, ట్రక్ 4×4 చెవర్లెట్, ఫోర్డ్, డాడ్జి వాటర్ 200/220 గాలనులు ఫోర్డ్, ట్రక్ ఎ.ఎస్. డాడ్జి, ఆంబ్యులెన్స్ 4 స్టర్ చెవర్లెట్, డాడ్జి, కార్ 4×4 విల్లిస్, 4×2 ఆస్టిన్, లారీ 4×2 బెడ్‌ఫోర్డ్, చెవర్లెట్, డాడ్జి, స్టుడిబేకర్, కోమర్, లారీ 4×4 ఫోర్డ్, చెవర్లెట్, స్టుడిబేకర్, డాడ్జి ట్రాన్సీ, ట్రాక్టర్ 4×4 చెవర్లెట్, ఫోర్డ్, లారీ 4×2 ఫైర్ ఫైటింగ్ టెండర్, ఆస్టిన్, లారీ ఆస్టిన్. 4×4 పెట్రోల్ 950/1000 గాలనులు బెడ్‌ఫోర్డ్, జనరేటింగ్ సెట్స్ డీసెల్ 15KVA/230 వోల్ట్స్, పెట్రోల్ ఎలెక్ట్రిక్ జనరేటింగ్ సెట్ లైఆన్ నార్మన్ ఇంజనుతోను, ఏరో ఇంజను, బెంట్స్ జాయింట్స్, సాకెట్లు, టిన్, కేబుల్‌తో రూటర్, ఎమరీవిల్ వీల్‌కట్టర్, వెల్డింగ్ వీల్, బ్యాటరీస్, గన్నీ బ్యాగ్స్, టిన్స్, పలురకము కేసులు, ట్రాన్స్‌మిటర్స్, రిసీవర్లు, మోర్స్‌కు విడిభాగములు మరియు కేబిల్ ఎక్విప్‌మెంటు వగైరా.

968 మే నెల వేలము వివరములు

యీ క్రింద తెలుపబడిన స్టోర్సు బహిరంగ వేలములో విక్రయింపబడును:

(1) తేదీ మరియు వేళ: 6-5-68. 7-5-68 & 8-5-68 ఉ॥ 10 గం॥
వేలం వేయు స్థలం: 2&3, పబ్లిక్ డిపో, సెంట్రల్ వెహికల్ డిపో, ఆవడి.
స్టోర్సు: మోటారు సైకిల్ సోలో 350 సిసి ట్రయంఫ్, మాచ్‌లెస్, రాయల్ ఎన్‌ఫీల్డ్, బుల్లెట్ స్టాండర్డ్, బి.ఎస్.ఎ., ట్రక్కు 4×2 చెవర్లెట్, ఫోర్డ్, కంప్రెసర్, మారిస్, సింగిల్ బి/ఫోర్డ్, ట్రక్కు 4×4 చెవర్లెట్, ఫోర్డ్, డాడ్జి, వాటర్ 200/220 గాలనుల ఫోర్డ్ ట్రక్కు, బి.ఎస్ డాడ్జి, అంబులెన్స్ 4 స్టర్, 4×4 చెవర్లెట్, డాడ్జి, కారు 4×4 విల్లిస్, 4×2 ఆస్టిన్, లారీ 4×2 బెడ్‌ఫోర్డ్, చెవర్లెట్, డాడ్జి, స్టుడిబేకర్, కోమర్, లారీ 4×4 ఫోర్డ్, చెవర్లెట్, స్టుడిబేకర్, డాడ్జి ట్రాన్సీ, ట్రాక్టరు 4×4 చెవర్లెట్, ఫోర్డ్, లారీ 4×2 ఫైర్ ఫైటింగ్ టెండరు, ఆస్టిన్, లారీ ఆస్టిన్, లారీ 4×4 పెట్రోలు 950/1000 గాలన్లు. బి/ఫోర్డ్ (సుమారు 524 నెంబర్లు)

తేదీ మరియు వేళ: 9-5-68 ఉ. 10 గంటలకు.
వేలంవేయు స్థలం: 23 ఇడి, ఎ.ఎస్. స్టేషన్, ఆవడి.
స్టోర్సు: జనరేటింగ్ సెట్సు డీసెల్ 15 కెవి/230 వోల్ట్స్ పెట్రోల్ ఎలెక్ట్రిక్ జనరేటింగ్ సెట్ — లైఆన్ నార్మన్ ఇంజనుతో — 12 అయిటమ్సు— 360 నెంబర్లు, ఏరో ఇంజను- 3 నెంబర్లు.

తేదీ మరియు వేళ: 10-5-68 ఉ॥ 10 గంటలకు.
వేలం వేయు స్థలము: ఇంజనీర్ స్టోర్స్ డిపో, ఆవడి.
స్టోర్సు: బెంట్స్, జాయింట్స్, సాకెట్స్, టిన్ వగైరా— 9 అయిటమ్సు, జనరేటింగ్ సెట్— 1 నెంబరు, కేబిల్‌తోనూ రూటర్ లెట్రోర్టియు - 1 నెంబరు, ఎమరీ వీల్ కట్టర్, వెల్డింగ్ వీల్ వగైరా (9 అయిటమ్సు)

తేదీ మరియు వేళ: 15-5-68 ఉ॥ 10 గంటలకు.
వేలం వేయు స్థలం: సైలెంట్ వేలీ డిపో, సెంట్రల్ వెహికల్ డిపో, ఆవడి.
స్టోర్సు: బ్యాటరీస్ యం టి/యు/యస్— 720 నెంబర్లు. బరువు — 151 Q. 15 Kg. సుమారు.

తేదీ మరియు వేళ: 20-5-68 ఉ. 10-30 గంటలకు.
వేలము వేయు స్థలం: టిఎస్ విక్రమవర్కింగ్ యార్డు, విశాఖపట్నం.
స్టోర్సు: గోనె సంచులు 'ఏ' ట్వీల్, గోనె సంచులు 'బి' & 'ఏ' ట్వీల్, 18 లీటర్ టిన్నులు అనేక రకములవి, టీ టిన్నులు, కేసులు, పలక పెట్టెలు రకరకములవి — 46 అయిటమ్సు.

తేదీ మరియు వేళ: 27-5-68 ఉ॥ 10-30 గంటలకు.
వేలము వేయు స్థలము: ఏరోనాటికల్ కమ్యూనికేషన్ స్టేషన్ సివిల్ ఏరోడ్రం, తిరువిరాపల్లి-7.
స్టోర్సు: ట్రాన్సుమిటర్, స్పీడ్ అంప్లిఫైయర్ రిసీవర్, రిమోట్ కంట్రోల్, యూనిట్, ఆటోకీయింగ్ డివైస్— 9 అయిటమ్సు.

7) తేది మరియు వేళ: 28-5-68 ఉ॥ 10-30 గంటలకు.
వేలము వేయు స్థలం: సివిల్ ఏరోడ్రోమ్, మధురై—12.
స్టోర్సు: ట్రాన్సుమిటర్సు, మరియు రిసీవర్సు (13 అయిటమ్సు)

3) తేది మరియు వేళ: 30-5-68 ఉ॥ 10 గంటలకు
వేలము వేయు స్థలం: ఇంజనీర్ ఇన్‌చార్జి వారి ఆఫీసు, సిగ్నల్స్ కమ్యూనికేషన్ సర్వీస్, బాట్లీబాలు హౌస్, 4 వ అంతస్తు, 93, ఆర్మీనియన్ వీధి, మద్రాసు-1.
స్టోర్సు: పోర్టర్సు విడి భాగములు, రేబిల్ ఎక్స్‌టెన్షన్ బంక్ రికార్డర్సు, రికార్డర్సు ఆర్డ్యులేటర్ రిపీటర్ ఫైలర్ జి.ఎస్ టి, ట్రాన్సుమిటర్ మోర్సు కీబోర్డు ఫ్రీక్వెన్సీ టైలర్ వగైరా — 1377 అయిటమ్సు.

నెంబరు 2 నుండి 8 వరకు తెలిపిన అయిటమ్సు వేలం అల్ కేటలాగులు మరియు షరతులు వేలం వేయువారైన మెసర్స్ చంద్రశేఖర్ & కంపెనీ, నెం. 5, తంబుచెట్టి వీధి, మద్రాసు-1 వారి నుండికాని, నెంబరు 1 తెలిపిన వేలము అనుక్రమ కేటలాగులు వేలం వేయువారైన మెసర్స్ చంద్రమణి & కంపెనీ, 117, ఆర్మీనియన్ వీధి, మద్రాసు-1 వారి నుండికాని పొందవలెను.

స్టేట్ హోల్డింగ్ ఆఫీసరుతో ముందుగా ఏర్పాటు చేసికొని, వేలము తేదీకి రెండు దినములకు ముందు స్టోర్సును అవి నున్న స్థలములో చూసి తెలుసుకొనవచ్చును.

డైరెక్టరేట్ ఆఫ్ సప్లయిస్ & డిస్పోజల్స్
"శాస్త్రి భవన్" 35, హాడోస్ రోడ్,
నుంగంబాక్కం, మద్రాసు-6.

davp - 68 /31

శంకర జయంతి

"సాక్షాత్పరబ్రహ్మ శంకరాచార్యుడు సర్వజ్ఞుడు సర్వశక్తిమంతుడు కల్పితుడే గురువేనమః" "భవద్భక్త్యనుభావాత్మా మూలయం కరుణాలయమ్ సమాప్తిమధిగచ్ఛాయం సంకరో లోక శంకరః"—

కైలాసవాసి శంకరుని అవతారమైన శ్రీ శంకర భగవత్పాదులు జన్మించిన వైశాఖ శుక్ల పంచమి భారతీయులకు మహా పుణ్యదినము. కర్మభూమియైన భారత వర్షమున వేదములు మహావులు అభివృద్ధిని శ్రేయస్సును కలుగ చేయుటకై ధర్మమునుపదేశించు నవుచున్న.

ఆదిశంకరులు జన్మించునాటికి భారత వర్షము వేదవిరుద్ధముగవాదించు బౌద్ధ జైన, పాశుపత, కాపాలికాదులతోనిండి వేద మార్గమునిలిపివేయుచున్నది. లక్షిం నమయమున శివేశ్వరాంశాభూతులుగ శంకర భగవత్పాదులు వేదమత సంరక్షణార్థము కాలడి గ్రామమున ఆర్యాంబికా శివగురువులను పుణ్యదంపతులకు జన్మించిరి.

"శ్రీ శంకర భగవత్పాదుల నాటి జీవిత కాలము 32 సంవత్సరములే. ఈ కొద్ది కాలములోనే అనంత పురుషు లైన శ్రీ శంకరులు ప్రస్తానత్రయాది భాష్యములనరచించి యూపద్గారతమంతయు పర్యటించి అద్వైత మతమునకు, వేదశాస్త్రములకు విజయధ్వజమెత్తిరి. శ్రీ శంకరులు తమదేశ పర్యటనలో అనేక దేవాలయములను దర్శించి స్తుతించినట్లు, వారి రచనం పీఠములు మఠాలున్నట్లును చెప్పబడ లేదు.

ఉత్తరామ్నాయం పీఠములు— తూర్పు:—పూరీగోవర్ధన పీఠములోపీఠము. ఋగ్వేదము—మహావాక్యము— "ప్రజ్ఞానం బ్రహ్మ". దక్షిణం:—శృంగేరి శారదా పీఠము. యజుర్వేదము—మహా వాక్యము. "అహం బ్రహ్మాస్మి." పడమర:—ద్వారక శారదాపీఠం. సామవేదము—మహా వాక్యము. "తత్త్వమసి." ఉత్తరం:—బదరికాశ్రమంలోర్జోషిమఠంలో గిరి పీఠం. అథర్వణ వేదము. మహావాక్యము "అయమాత్మాబ్రహ్మ."

ఆది శంకరులు స్థాపించిన నాల్గు పీఠములు నాల్గు పీఠములు, నాల్గు మహా వాక్యములు నాటి నుండి నేటివరకు అవిచ్ఛిన్నమునా ఆచార్య పరంపరగా సదమహా ధర్మ ప్రచారము సాగించుచున్నవి.

అనంతరం శ్రీ శంకరభగవత్పాదులు కాశ్మీర దేశం నుండి సర్వజ్ఞ పీఠమధిష్ఠించి, సదమ హిమాలయమంతేగి కేదారేశ్వరుని సన్నిధిలో కొంతకాలము గడిపి 32వ ఏట హిమాలయములలో అంతర్ధానమైరి. ఇది చరిత్రక ప్రమాణము. సర్వలింగీకరించిన విధము.

శ్రీ శంకర భగవత్పాదుల జననము వారి వైదిక మత ప్రచారము, అద్వైత మత స్థాపన భారతీయ ధార్మిక చరిత్రలో అత్యంత ప్రాముఖ్యమైనవి. ఇటీవల కొందరు ఆది శంకరులు స్థాపించిన పీఠములను వారి వేదములను, మహా వాక్యములను తారుమారు చేసి ప్రచారము సాగించుట పరిపాటిగా కాగిందు. నాటికినీ, నేటికినీ, భవిష్యత్తుకునూ శంకరభగవత్పాదుల అద్వైత భోధనలే శరణ్యములు. శంకరజయంతి రోజున శ్రీ శంకరులను స్మరించి వారిబోధనలను మననము చేసుకొని అనుష్ఠించి, ఇహపరసౌఖ్యములందు కొంయుముగాక.

శ్రీ మల్లెల శ్రీరామమూర్తి

వల్ల తెలియుచున్నది. ఆంధ్రప్రదేశమున ఆదిశంకరులు ఎక్కువగా పర్యటించి ఎక్కువ కాలము గడపినట్లు కన్పడు చున్నది. శ్రీ శైల క్షేత్రమునకొంతకాలము తపమాచరించి నట్లు నేటికినీ దృష్టాంతము కన్పడు చున్నది.

శ్రీవారు రచించిన శివానందలహరీ, సౌందర్యలహరీ, స్తోత్రములనుబట్టివారికి శ్రీశైల క్షేత్రమునపట్లగలభక్తి స్పష్టపడుచున్నది. బెజవాడ కనకదుర్గను సేవించి, దేవీతీక్షణ తను తగ్గించి శ్రీ చక్రమును ప్రతిష్ఠించి స్తుతించిరి. భద్రాచల శ్రీరాముని దర్శించి నట్లు కన్పడుచున్నది. అనేక క్షేత్రములను శ్రీ శంకరులు దర్శించినట్లు వారు రచించిన స్తోత్రములవలన విదితమగు చున్నది. అది శంకరులవారి అద్వైత ప్రచారమునకానాడు ఆంధ్రదేశప్రజలు పండితులు వైదికమౌనర్చి భక్తిప్రపత్తులతో పూజించి వారి అనుగ్రహమును పొందిరి.

శ్రీ శంకర భగవత్పాదులు అద్వైతమత స్థాపన విజయధ్వజమెత్తి వైదికమతమును పునరుద్ధరించి శ్రీ గౌడపాదాచార్యులవారిని దర్శించిరి.

శ్రీ శంకరాచార్యులు తమ అవతార సమాప్తికి ముందు, తమ అనంతరం వేద మతధర్మ ప్రచారము అవిచ్ఛిన్నంగా జరుగుటకై భారత వర్షమును నాల్గుభాగములుగా విభజించి, నాల్గుదిక్కులందు చతురామ్నాయములకు నాల్గు పీఠములు స్థాపించి వాటికి వేదములను, మహావాక్యములను, పరిపాలనా ప్రాంతములను నిర్ణయించి తమ తమ శిష్యులయిన హస్తామలక సురేశ్వర—పద్మపాద—తోటకాచార్యులను పీఠాధిపతులుగా నియమించిరి. ఈ పీఠములే శ్రీ శంకరమఠామ్నాయములో చెప్పబడినవి. తక్కిన

చెన్నారెడ్డి అర్జీ త్రోసివేత

(1 వ పేజీ తరువాయి)

సభ్యత్వం పొందారనీ, ఆ సర్టిఫికేట్ ప్రతి పదికగా తమ క్లయింట్ ప్రమాణస్వీకారం చేయవలసి ఉన్నదనీ కూడా ఆయన వాదించారు.

ప్రమాణ స్వీకారం చేయడానికి వ్యవధి ఏదీ నిర్ణయించబడక పోయినప్పటికీ, యీ సీటును నిరవధికంగా ఎన్నికల కమీషనరు ఖాళీగా ఉంచలేరన్నారు. అందువల్ల రాష్ట్ర శాసన సభకు డాక్టర్ చెన్నారెడ్డి ఎన్నిక చెల్లదంటూ యీ నెల 26న హైకోర్టు యిచ్చిన తీర్పు అమలుపై స్టే మంజూరు చేయాలని కోరారు.

శ్రీ వందేమాతరం రామచంద్రరావు తరపున శ్రీ వెంకట్రామయ్య వాదిస్తూ తీర్పు అమలుపై స్టే ఇచ్చే అధికారం హైకోర్టుకు ఉన్నదనీ, కాని ఆ స్టే యివ్వడానికి తగిన కారణాలు వుండాలనీ అన్నారు.

డాక్టర్ చెన్నారెడ్డి ప్రమాణ స్వీకారం చేసే వరకు రాజ్యసభ సభ్యులు కాదన్నారు. రాజ్యసభకు ఎన్నికైన తర్వాత ఆ సభ్యుడు ప్రమాణ స్వీకారం చేయడానికి వ్యవధి ఏదీ నిర్ణీతం కాలేదన్నారు. రాజ్యసభ కార్యదర్శి సూచించు రోజులు మందుగా తెలియచరచి, ఏ రోజు నయినా ప్రమాణ స్వీకారం చేయవచ్చునని, అందువల్ల, డాక్టర్ చెన్నారెడ్డి రాజ్యసభకు 60 రోజుల పాటు వారే దన్న ప్రశ్నయే ఉదయించదని అన్నారు. డాక్టర్ రెడ్డి రాజ్యసభలోగాని, శాసన సభలోగాని, సభ్యులుకారు కనుక ప్రస్తుత పరిస్థితి రాజ్యాంగపరాలని ఆయన వాదించే వీలు లేదన్నారు.

ఆరవై రోజులు పూర్తి కాకపోవడం అన్న విషయం ప్రస్తుత రాజ్యసభ సభ్యులు మాత్రమే పరిగ్రహించవలసి, వారు అరవై రోజులలో పూర్తి కాకపోతే సభ్యత్వం అర్హతను కోల్పోగలరని అన్నారు.

అనేక చర్యలు కారణంగా ఎన్నిక చెల్లదని హైకోర్టు ఇచ్చిన తీర్పు పరిశీలనా డాక్టర్ చెన్నారెడ్డి రాజీనామా చేశారనీ, ఆయన రాజీనామా ఇచ్చియుండని పక్షంలో, చట్టప్రకారం [illegible]

పీఠములు మఠాలున్నట్లును చెప్పబడ లేదు.

పడమరామ్నాయం పీఠములు— తూర్పు:—పూరీగోవర్ధన పీఠములోపీఠము. ఋగ్వేదము—మహావాక్యము— "ప్రజ్ఞానం బ్రహ్మ". దక్షిణం:—శృంగేరి శారదా పీఠము. యజుర్వేదము—మహా వాక్యము. "అయమాత్మాబ్రహ్మ." పడమర:—ద్వారక శారదాపీఠం. సామవేదము—మహా వాక్యము. "తత్త్వమసి." ఉత్తరం:—బదరికాశ్రమంలోర్జోషిమఠంలో గిరి పీఠం. అథర్వణ వేదము. మహావాక్యము "అయమాత్మాబ్రహ్మ."

ఆది శంకరులు స్థాపించిన నాల్గు పీఠములు నాల్గు పీఠములు, నాల్గు మహా వాక్యములు నాటి నుండి నేటివరకు అవిచ్ఛిన్నమునా ఆచార్య పరంపరగా సదమహా ధర్మ ప్రచారము సాగించుచున్నవి.

అనంతరం శ్రీ శంకరభగవత్పాదులు కాశ్మీర దేశం నుండి సర్వజ్ఞ పీఠమధిష్ఠించి, సదమ హిమాలయమంతేగి కేదారేశ్వరుని సన్నిధిలో కొంతకాలము గడిపి 32వ ఏట హిమాలయములలో అంతర్ధానమైరి. ఇది చరిత్రక ప్రమాణము. సర్వలింగీకరించిన విధము.

శ్రీ శంకర భగవత్పాదుల జననము వారి వైదిక మత ప్రచారము, అద్వైత మత స్థాపన భారతీయ ధార్మిక చరిత్రలో అత్యంత ప్రాముఖ్యమైనవి. ఇటీవల కొందరు ఆది శంకరులు స్థాపించిన పీఠములను వారి వేదములను, మహావాక్యములను తారుమారు చేసి ప్రచారము సాగించుట పరిపాటిగా కాగిందు. నాటికినీ, నేటికినీ, భవిష్యత్తుకునూ శంకరభగవత్పాదుల అద్వైత భోధనలే శరణ్యములు. శంకరజయంతి రోజున శ్రీ శంకరులను స్మరించి వారిబోధనలను మననము చేసుకొని అనుష్ఠించి, ఇహపరసౌఖ్యములందు కొంయుముగాక.

పతన్‌దారులకు రక్షణ

సి. పి. రావు హామీ

("ఆంధ్రపత్రిక" విలేకరి)

హైదరాబాద్, మే 1: [illegible] ఆందోళనలో నందర్భంగా జరిగిన [illegible] కర్మలు ఏ విధంలోనూ దాడులకు [illegible] ప్రభుత్వ యంత్రాంగం చూపుతు పతన్‌దారులకు పూర్తి రక్షణ కల్పించడానికి వినియోగించబడుతుందని రెవిన్యూ మంత్రి శ్రీ పి. వి. రావు నిన్న సర్దార్ పటేల్ స్టేడియంలో పతన్‌దారుల సమావేశంలో మాట్లాడుతూ హామీ ఇచ్చారు.

రెండంగాలలో ప్రస్తుతం అమలులోనున్న సంపదారీ వ్యవస్థను పీ విధంగాను మార్చు వెదుకుం చరుగదిలోనూ రెవిన్యూమంత్రి ప్రకటించారు.

తాలూకా పతన్‌దారుల సంఘం అధ్యక్షుడు, శ్రీ సి. వెంకటేశ్వరరావు మంత్రితో ఈ సందర్భంలో సమర్పించిన ఒక విజ్ఞప్తి పత్రములో నూనూటిమితిమించిపోతున్నకమ్యూనిస్టు కిడదలు శీఘ్రంగా అణచివేయాలని కోరారు.

స్థానిక స్వయంపాలన, పతన్‌దారుల సంఘం హామీ అధ్యక్షుడు శ్రీ సి.హెచ్. రంగారావు అధ్యక్షతనజరిగింది.

పతన్‌దారులను, అన్ని రకాలైన పన్నులు, ఎస్సైజు, సంబంధాలు, సహకార తదితర అభివృద్ధి బుణాలు మరియు సహాయాలు చేసే అధికారం దత్తంచేయడానికి మంత్రివర్గం ఒక ప్రతిపాదన చేయనున్నదని ఆరంభంలో మంత్రి ప్రకటించారు.

—:o:—

బ్యాంకాబ్య సమితి, మే — 1 బ్యాంకాబ్య సమితి నుంచి దక్షిణాఫ్రికాను సస్పెండ్‌చేయడం లేక బహిష్కరించే విషయం భద్రతా సమితి పరిశీలించాలని ఘనా నేడు సూచించింది.

చైనానుంచినాగాల ఆయుధ సేకరణ

యుద్ధ విరమణ ఒప్పందం ఉల్లంఘన కాగలదని లోక్‌సభలో ప్రధాని వివరణ

న్యూఢిల్లీ, మే 1:

అజ్ఞాతనాగాలు ఆయుధాలు, మందుగుండు సామగ్రితో చైనా నుంచి భారత్‌కు తిరిగి రావడం యుద్ధవిరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించడం కాగలదని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ నేడు లోక్‌సభలో ప్రకటించారు.

ఆ దేశానికి అజ్ఞాత నాగాలు వెళ్లడం యుద్ధవిరమణ ఒప్పందం ఉల్లంఘన కానప్పటికీ, ఇతర భారతీయ చట్టాలను ఉల్లంఘించడమేనని ఆమె అన్నారు.

ఆయుధాలు, మందుగుండు సామగ్రి తీసుకొని వచ్చేందుకు తాము చైనా వెళ్లగలమని అజ్ఞాత నాగ ప్రతినిధులు దిమాపూర్ సమావేశంలో పేర్కొన్నారా? అని శ్రీ హేమ బారువా ప్రశ్నించారు.

ఆయుధాలు, మందుగుండు సామగ్రితో చైనా నుంచి వచ్చే నాగ విద్రోహులను కనబడితే కాల్చివేయవలసిందిగా నాగభూమి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందా అని కూడా ఆయన ప్రశ్నించారు. టిబెటన్ శరణార్థుల రూపంలో చైనీయులు నేపాల్ ప్రాంతంలో ప్రవేశిస్తున్నారా? అని, అలా జరుగుతున్న పక్షంలో వారిని అరికట్టేందుకు ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకున్నదని కూడా శ్రీ బారువా అడిగారు.

ప్రధాన మంత్రి సమాధానమిస్తూ, నాగ విద్రోహులతో తీవ్రవాదులకు చైనాతో సంబంధాలు కలవన్నారు. టిబెటన్ శరణార్థుల విషయంలో సరిహద్దు దాటే సమయంలో వారందరినీ పరిశీలించడం జరుగుతున్నదని ఆమె తెలిపారు.

అంతకు ముందు విదేశ వ్యవహారాల శాఖ ఉపమంత్రి శ్రీ సురేంద్రపాల్‌సింగ్ శ్రీ ఎ. శ్రీధరన్ ప్రశ్నకు సమాధానమిస్తూ, బర్మాలో నివసించే కచిన్స్, టాంగసా నాగాల నుంచి అజ్ఞాత నాగాలు కొంత సహాయం అందుకున్నట్టు ప్రభుత్వానికి అందిన సమాచారం వల్ల తెలుస్తున్నదన్నారు. ఈ సంబంధాలను గురించి బర్మా ప్రభుత్వానికి తెలుపుతున్నారు.

వేరుగా స్వతంత్ర నాగభూమి ఏర్పడాలన్న ఉద్దేశం తమకు కూడా ఉన్నందున అజ్ఞాత నాగాలతో కచిన్స్ సహకరిస్తున్నారని ఆయన చెప్పారు.

బర్మాలోని కచిన్స్ అజ్ఞాత నాగాలను బహుశా సమీకరిస్తున్నట్టు ప్రధాన మంత్రి కూడా శ్రీ పి. వి. స్వైలర్‌కు తెలియ జేశారు.

భద్రతా మంత్రి ఆయుధాలు, మందుగుండు సామగ్రితో తిరిగి వస్తే వారి పిడ్రోహులను వ్యతిరేకంగా పోరాటం సాగడానికి అజ్ఞాత నాగాల నాయకుడు మిరిల్ శాయిల్ సంసిద్ధత తెలిపినట్లు ఒక పత్రికలో వచ్చిన వార్తను శ్రీ స్వైలర్ ప్రధాన మంత్రి దృష్టికి తెస్తూ, దీనిపట్ల ప్రభుత్వం స్పందన ఏమి టని ప్రశ్నించారు.

ప్రధాన మంత్రి సమాధానమిస్తూ, తాను ఆ వార్త చదివాను, అజ్ఞాత నాగా నాయకులలో విభేదాలు ఉన్న విషయం ప్రభుత్వానికి తెలుసునని, కాని ఈ విషయంలో తాను ఏమీ చెప్పలేనని అన్నారు.

శ్రీ టి. సుబ్బరామయ్య మాట్లాడుతూ నాగ జిల్లాను హోం శాఖ పరిధి నుండి వేరే వ్యవస్థలో నాగ మంత్రిత్వ శాఖ పరిధిలో నిర్వహిస్తున్నదని ప్రశ్నించారు.

ప్రభుత్వం తమ ఉద్యోగ నియమాలను అజ్ఞాత నాగాలు సమీకరిస్తున్నారని ఆయన అడిగారు.

నాగాలు ప్రభుత్వంతో కుదిరిన ఒప్పందాన్ని అనుసరించి విదేశ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఈ సమస్యను నిర్వహిస్తున్నదని ప్రధాన మంత్రి సమాధానమిచ్చారు. ఈ సమస్యను గురించి మళ్లీ నాగభూమి ప్రభుత్వంతో చర్చించడం జరుగుతుందన్నారు.

నాగభూమిలో పరిస్థితి కేంద్రం సన్నిహితంగా పరిశీలిస్తున్నదని, అక్కడ పరిస్థితి మెరుగు పరచడంలో రాష్ట్ర ప్రభుత్వంజరిపే కృషికి పూర్తి మద్దతు ఇస్తు గందని ప్రధాని తెలిపారు.

ప్రకటన

తేది 1—5—1968 నుంచి యీ దిగువ నుదహరించిన వారిని ఆంధ్రపత్రిక దినపత్రిక, సచిత్ర వారపత్రిక, మరియు జారులను వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు మా స్టాన్‌వెండరుగా నియమించడమైనది.

పేరు ఊరు ఇల్లా
యస్. మదీనాఖాన్ కంగర తూర్పుగోదావరి
కె. సావిత్రమ్మ కర్నూలు గుంటూరు

మేనేజర్, ఆంధ్రపత్రిక

ఏజెంట్లు కావలెను

బిడ్డీలు & కార్డులు ఆర్డరు బుక్ చేయుటకు మనవారే ఏజెంట్లు కావలెను. వ్రాయండి: Balagopal Textiles Bhavani (via)Erode (S.I.)

ట్రాన్సిస్టర్లు

నెలకు రు. 10 ల వాయిదాల పద్ధతిన జపాన్ మోడల్ అల్‌వర్డ్ 3 బ్యాండ్ ట్రాన్సిస్టర్లు పొందండి. Prince Traders, P. Box 1406, Delhi-6.

ఆంధ్ర సచిత్ర వారపత్రిక చదవండి

శ్రీ భ్రమరాంభ మల్లికార్జునస్వామి దేవస్థానం, శ్రీశైలం.

కర్నూలు జిల్లా

టెండరు నోటీసు నెం 1/68-69 తేది 26-4-1968

ఈ క్రింది పనులకు సీలువేసిన టెండర్లు, ఈ దేవస్థానం రిజిస్ట్రార్లు, కంట్రాక్టర్లు నుండి కోరబడుచున్నవి.

క్ర. నెం.	పని పేరు	అంచనా మొత్తము	ధరావతు పైకము	అదనపు సెక్యూరిటీ చేయవలసిన రాబడి	టెండరు ఫారాలు అమ్మే తేదీలు	టెండరు ఫారాల ధరలు (తిరిగి ఇవ్వరు)
		రు.	రు.	రు.		రు.
1.	మార్కెటింగ్ షెడ్డు నిర్మాణము.	71000	1800	1800	6 నెలలు	10—00
2.	వైద్యశాల అభివృద్ధి పర్చుట.	12000	300	300	6 నెలలు	5—00
3.	గుంటూరు నగరంలోని సింగిల్ రూము కాటేజి ప్రత్యేక మరమత్తులు	8000	200	200	6 నెలలు	5—00
4.	దేవస్థానం కాటేజీలకు బ్రూరీ గోడ నిర్మించుట.	11000	275	275	6 నెలలు	5—00
5.	సింగిల్‌రూము కాటేజులు (5నుంచి 8వరకు) 4 నెంబర్లు ఒక్కొక్కటి రు 12500 ల వంతున నిర్మాణము. (ఎ)	12500	315	315	8 నెలలు	5—00
6.	—డిటో— (బి)	12500	315	315	8 నెలలు	5—00
7.	—డిటో— (సి)	12500	315	315	8 నెలలు	5—00
8.	—డిటో— (డి)	12500	315	315	8 నెలలు	5—00
9.	పొన్నూరు స్కూలుకు మరమత్తులు.	15000	375	375	8 నెలలు	6—00

టెండర్లు జారీ చేయు కాలము 4—5—68 నుంచి 25—5—68 వరకు. టెండర్లు స్వీకరించుట గడువుతేది:— 30—5—1968. మ. 3—00 గంటలు. టెండర్లు తెరువబడుతేది, సమయము:—30—5—68 సా. 4—00 గంటలు. టెండరు ఫారములు యితర వివరములు విజిలెన్స్ ఆఫీసరువద్దగాని, దేవస్థానం ఆఫీసు నుంచిగాని పబ్లిక్ సెంట్రలైజేషనులు మీరూ మీగతా అన్నిరోజుల లోనూ ఆఫీసు పనివేళలలో తీసుకొనవచ్చును.

(సం) ఎన్. వి. నరసింహారావు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

మీ చర్మాన్ని పుష్పదళంలాగ మెత్తగా, మృదువుగా, యౌవనంగా వుంచుకోండి

... ఇందుకు మీ చర్మమందలి స్వాభావిక తేమను మీరు నిలబెట్టుకోవాలి. పాండ్స్ వ్యానిషింగ్ క్రీమ్‌లో గల ఒక ప్రత్యేకమైన పదార్థము, 'హ్యూమెక్టెంట్' చర్మపు తేమను నిలబెట్టి మీ చర్మాన్ని దుమ్ము, వాతావరణము నుండి రక్షిస్తుంది. □ తేలికైన, మంచుపంటి పాండ్స్ వ్యానిషింగ్ క్రీమ్ మిమ్మలిని సొగసుగా కనబడేట్టు వుంచి మీ చర్మాన్ని ఎల్లప్పుడు అందంగా, మృదువుగా, యౌవనంగా వుంచుతుంది. □ పాండ్స్ వ్యానిషింగ్ క్రీమ్ మాత్రమే రాసుకొంటే మీ ముఖము సహజ మనోహరత్వముతో వుంటుంది. లేకపోతే, అది రాసుకొని పౌడర్ అద్దుకోవచ్చును. పౌడర్ గంటలకొలది ఏకరీతిగా అంటుకొని వుంటుంది. □ పాండ్స్-వ్యానిషింగ్ క్రీమ్—ప్రపంచమంతటా అందకత్తెలు వాడే క్రీమ్!

పాండ్స్ వ్యానిషింగ్ క్రీమ్ పౌడర్ అద్దుకొనుటకు ఉత్తమమైనది

టిస్బ్రో-పాండ్స్ ఇన్‌కార్పొరేటెడ్ (పరిమితమైన బాధ్యతతో యు.ఎస్.ఎ.లో స్థాపించబడినది)

కొత్త లోక ప్రసిద్ధమయిన బొద్దింక నాశని

ఇప్పుడు భారతదేశంలో లభించుచున్నది

బేగాన్ అన్నిరకముల బొద్దింకలను నాశనమొనర్చే విశిష్ట కీటక నాశని. ఇది శీఘ్రంగా కాకి దీర్ఘకాలం నిలవుండే విధ్వంసక శక్తినిగలిగియున్నది. గమనార్హ ప్రత్యేకంగా హానికలిగించే మరియు ప్రతిరోధక గుణములుగల రకముల పురుగులను సాధ్యమైనంగా చంపే విధ్వంసక శక్తిగలది మరియు అవిధ్వంసమయిన సందులను చాటుమూల ఇరుకు స్థలములను దాగుగా 'పడ

గంటల పంచాంగం

శ్రీ కీలకనామ సం. వైశాఖ శు. చవితి 1968 సం. మే 2 గురువారం
గురు: చ. తి: ఉ. 6.44, మృగశిర: ఉ, 7.29, వర్జ్య: సా. 4.46 మొదలు 6.32 వరకు.

1968 సం. మే 3 శుక్రవారం
శుక్ర: పంచమి: ప. 8.43, ఆర్ద్ర ప. 10.1, వర్జ్యం: రా. 11.4 మొ. 12.48 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
వరవర యప్రియము తన వనంబునకుం దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము సమ ధర్మవిధముల కెల్లన్.
(మహాభారతము.)

శ్రీ కీలకనామ సం. వైశాఖ శు. చవితి
గురువారం

పులివెందల రైతుల మహాసభ

—:o:—

రాయలసీమలో కడపజిల్లాలో రెండు ప్రాజెక్టుల కోసం ప్రజలు తహతహలాడుతున్నారు. ఒక ప్రాజెక్టు మైలవరం ప్రాజెక్టు దీనిని నిర్మించడానికి 4 కోట్ల రూపాయల పైచిలుకు ఖర్చు కాగలదని అనుకుంటున్నారు. తుంగభద్ర ఎగువ కాల్వ ప్రాజెక్టులో భాగంగా ఇది కొనసాగవలసి ఉంటుంది. రెండవ ప్రాజెక్టు పులివెందల కాల్వ ప్రాజెక్టు. ఈ ప్రాజెక్టు విషయమై కూడా రైతులు ఆందోళన చేస్తున్నారు. ఆ మైలవరం ప్రాజెక్టు పులివెందల కాల్వ ప్రాజెక్టు గనుక పూర్తి అవుతే జాబావు 130 వేల ఎకరాల దాకా భూమికి నీటి వసర్లు సమకూడి వస్తాయి. ఇది కాక పాపఘ్ని ప్రాజెక్టు క్రింద మరో 15 వేల ఎకరాలు సాగులోకి వస్తాయి. ఈ దివరి ప్రాజెక్టు పూర్తి కావస్తున్నది. తక్కిన రెండు ప్రాజెక్టులమీదను పని ప్రారంభం కావలసి ఉంది.

నీటి పారుదల సౌకర్యాల విషయంలో గుంటూరు ఛానెల్, గోదావరి బ్యారేజి, పోదంపాడు ప్రాజెక్టు వంటి పథకాలకు ఎకరా ఒకటికి 20 రూపాయలు చొప్పున అభివృద్ధి పన్ను వసూలు చెయ్యడం జరుగుతుందని చెప్పబడుతున్నది. అయితే రాష్ట్రంలో దుర్భిక్ష ప్రాంతంగా మదింపు చేయబడిన రాయలసీమ ప్రాంతంలో రైతులు ఇట్లా ఎకరాకు 20 రూపాయల చొప్పున అభివృద్ధి లెవీని చెల్లించగలరా అన్న సమస్యఉంది. అందువల్ల ఇప్పటి ప్రభుత్వం కొన్ని ప్రత్యామ్నాయ సూత్రాలను ఆలోచించవలసి ఉండటం ఒక్కటే గాక, ఆ ప్రాంతానికి చెందిన శాసనసభ్యుల సమావేశం జరిపించి, అవసరమనుకుంటే ఆ సమావేశానికి స్థానిక ప్రతినిధులను గూడా ఆహ్వానించి, వారి అందరితో ఈ వ్యవహారాన్ని గురించి ఆలోచించి అందరికీ ఆమోదయోగ్యమైన నిర్ణయానికి రావలసిన అవసరం ఉంది. అంతేగాక, ఈ కార్యక్రమాలను కొన్ని కార్యక్రమాలను దుర్భిక్ష నివారణ కార్యక్రమాలలో అంతర్భాగంగా అమలుపరిచే విషయాన్ని గురించి కూడా ప్రభుత్వం ఆలోచన చెయ్యవలసి ఉంటుంది.

మార్చ్ విమానదళస్థావరం, కాలిఫోర్నియా, ఏప్రిల్ 30: అమెరికా మాజీ అధ్యక్షుడు జాన్ కెనెడీకు స్వర్ణంగా గుండెనొప్పి వచ్చిందని, ఆయన పెన్సిల్వేనియా రాజకీయాలలో అనుభవజ్ఞుడు అని ప్రముఖ రాజకీయ నేతొకడు ప్రకటించారు.

చతుర్థ ప్రణాళికలో పులివెందల కెనాల్

అభివృద్ధి పన్ను ముందుగా చెల్లించాలని రైతులకు ముఖ్యమంత్రి స్పష్టీకరణ

కడప, ఏప్రిల్ 30: రైతులు అభివృద్ధి పన్నులను ముందుగా చెల్లించడానికి అంగీకరిస్తే పులివెందల కాల్వ పథకాన్ని చతుర్థ ప్రణాళికలో చేర్చడానికి ప్రణాళికా సంఘంవారికి సిఫారసు చెయ్యగలనని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి పులివెందల రైతు మహాసభను ప్రారంభిస్తూ పేర్కొన్నారు.

గత 27వ తేదీన పులివెందలలో జరిగిన యీ సమావేశంలో ప్రసంగిస్తూ కాలువ పథకం అవశ్యకతను తాము గుర్తించామని ముఖ్యమంత్రి అన్నారు.

మురుగునీటిపారుదల సౌకర్యంకోసం అభివృద్ధిపన్నుచెల్లించడానికి కృష్ణా గోదావరి ప్రాంతంలోని రైతులు ముందుకువస్తున్నారని ముఖ్యమంత్రి చెప్పారు. లేనిది ఒకే పర్యాయంచెల్లించ నక్కరలేదని వాయిదాలలో చెల్లిస్తే చాలునని అన్నారు.

రాయలసీమలోని క్షామ పరిస్థితుల నివారణం ప్రస్తావిస్తూ కడప జిల్లాలోని ప్రాంతాలు మాత్రమేకాక మైసూరు, మహారాష్ట్రలోని ప్రాంతాలు కూడా క్షామానికిగురవుతున్నాయని ముఖ్యమంత్రి అన్నారు. క్షామ నివారణ చర్యల విషయమై చర్చించడానికి ఆ రాష్ట్రాల ముఖ్య మంత్రులందరు తిరుపతిలో సమావేశం కావడం జరిగింది. 1968—69లో పథకాలకు కోటి రూపాయలు కావలసి ఉంటుంది. చతుర్థ ప్రణాళికలో 40 కోట్లు రేటాయించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తన రాబడిలో అధిక భాగం అంటే 132 కోట్లు నీటిపారుదల, వ్యవసాయంపై వెచ్చిస్తున్నదని పౌరులు ప్రజలు సహకరిస్తే రాష్ట్రంలోని ప్రాజెక్టులు అన్నీ పూర్తి కాగలవని శ్రీ బ్రహ్మానంద రెడ్డి అన్నారు. పూర్తికాని ప్రాజెక్టులకు ఇంకా నూరు కోట్లు కావలసి ఉంటుందని అన్నారు.

పులివెందల తాలూకాలో పరిశ్రమల నిధి యం ప్రస్తావిస్తూ ఆల్‌టెస్టాన్ గనులు నుంచి ఆదాయాన్ని సమకూర్చ గలవన్నారు. యంత్రాలు ఖరీదు చేయడంలో ఆర్థిక వనరులు సమకూర్చుకోవడానికి గనుల యజమానుల కృషితో సహకరించ గలమని ముఖ్య మంత్రి అన్నారు.

పులివెందల తాలూకాకు ప్రత్యేకించి వేంపల్లి తదితర ప్రాంతాలకు మంచి నీటి సరఫరా, విద్యుచ్ఛక్తి తదితర సౌకర్యాలు సమకూర్చడంలో సహకరించ గలమని ముఖ్య మంత్రి హామీ యిచ్చారు.

పులివెందల కాల్వ పథకం సత్వరం చేబూనవలసిన అవసరాన్ని జిల్లా పరిషత్ అధ్యక్షులు డాక్టర్ డి. ఎస్. రెడ్డి వివరించారు. పులివెందల కాల్వ పూర్తి అయితే 70 వేల ఎకరాలు సాగులోకి వస్తాంది.

అభివృద్ధి పన్నును ముందుగా చెల్లించడానికి సంసిద్ధులుగా ఉండవలసిందిగా రైతులకు ఆయన విజ్ఞప్తి చేశారు.

పులివెందల తాలూకాకు మంచినీటి సౌకర్యం, విద్యుత్ సరఫరా సమకూర్చ వలసిందిగా పరిషత్ అధ్యక్షులు ముఖ్యమంత్రిని కోరారు.

పులివెందల కాల్వ మంజూరు విషయం హామీ యివ్వవలసిందిగా ముఖ్యమంత్రిని శాసన సభ్యుడు శ్రీ పి. బసి రెడ్డి కోరారు.

తాలూకాలో మంచినీటి సౌకర్యం సమకూర్చవలసిందిగా శాసన సభ్యుడు శ్రీ సి. బాలి రెడ్డి విజ్ఞప్తి చేశారు

మంత్రి శ్రీ విజయ భాస్కరరెడ్డి కూడా ప్రసంగించారు. (స్వ. వి)

మైలవరం డాం

ఈ ప్రాజెక్టు నిర్మాణానికి నాలుగున్నర కోట్లు వ్యయం కాగలదని అంచనా.

ప్రభుత్వ ఆదనపు కార్యదర్శి శ్రీ జి. ఎ. నరసింహారావు, నీటిపారుదల చీఫ్ ఇంజనీర్ శ్రీ టి. మల్లారెడ్డి, సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ గోపాలకృష్ణారెడ్డి, జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ డాక్టర్ డి. ఎస్. రెడ్డి, శాసన సభ్యుడు శ్రీ కుందూ రామయ్య, పంచాయితీ సమితి అధ్యక్షుడు శ్రీ టి. పుల్లారెడ్డి, తదితర అధికారులు వెంటరాగా జమ్మలమడుగుకు అయిదుమైళ్ళ దూరంలోవున్న మైలవరం ప్రాజెక్టు స్థలాన్ని ముఖ్యమంత్రి ప్రత్యేక దూరంగా శ్రీ విజయభాస్కరరెడ్డి ఇటీవల సందర్శించారు. పులివెందల కాలువ, గండికోటల వంటి పథకాలను ఆ రాయలసీమ ప్రాంతం కరువు నివారణకు నీటిపారుదల సౌకర్యంకల్పించు ప్రభుత్వం చేబూనవలసి ఉందని ప్రాజెక్టు ప్రాంతంలో జరిగిన బహిరంగ సభలో పేర్కొన్నారు. దక్షిణాది రాష్ట్రాలలోని క్షామ పీడిత ప్రాంతాల విషయం కేంద్రం యీవిలో సత్వరంగా ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి కృషిచేశారని శ్రీ విజయభాస్కరరెడ్డి వివరించారు. ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిని బలపరచ వలసిన అవసరతను వివరించారు.

రాయలసీమ ప్రజలకోసం మైలవరం ప్రాజెక్టును ముఖ్యమంత్రి మంజూరుచేశారు. 1967 పార్లమెంటు ఎన్నికల అనంతరం ముఖ్యమంత్రి పదవిని స్వీకరించిన తరువాత మొట్టమొదటగా వారు డబ్బు విషయంలో వారు కావించిన నిర్ణయం అది అని అన్నారు.

మైలవరం ప్రాజెక్టు పూర్తిగా మంజూరు కాలేదని, ఇంజినీరింగ్ విభాగంవారు కేవలం పరిశీలన మాత్రమే జరుపుతున్నారని కొందరిలో అపోహ ఉన్నదని ప్రస్తావించి మైలవరం ఆనకట్ట త్వరిత నిర్మాణం జరుగుతుందని, మూడు సంవత్సరాలలోగా నిర్మాణం పూర్తి అవుతుందని మంత్రి గట్టిగా చెప్పారు.

ప్రాజెక్టు నిర్మాణం జరిగినా నీరు రావడానికి గ్రామాలు వారికి [illegible] లభించే విషయాన్ని [illegible] గ్రామాలు ముంగిసపోతాయని భావిస్తున్నారని, ఆ గ్రామస్థులకు పునరావాసం కల్పించడం జరుగుతుందని, రుగ్నష్ట పరిహారం ఇవ్వడం జరుగుతుందనికూడా శ్రీ విజయభాస్కరరెడ్డి తెలియ చేశారు.

"ఆయకట్టును తగ్గించడం జరుగదు"

ఎట్టి పరిస్థితులలో కూడా మైలవరం ప్రాజెక్టుక్రింద ఆయకట్టు 75 వేల ఎకరాలకు తగ్గదని మంత్రి చెప్పారు. మైలవరం ప్రాజెక్టు, పులివెందల కాలువ పథకంలోపల 1,30,000 ఎకరాలు, పాపఘ్ని ప్రాజెక్టుకింద 15 వేల ఎకరాలు సాగుకాగలదన్నారు. భూమి తనఖాబ్యాంకు, ప్రత్యేక ఆయకట్టు అభివృద్ధి పథకాలవల్ల రాయలసీమకు జరిగిన ప్రయోజనాన్ని వివరించారు. కె.సి. కెనాల్ క్రింద రాయలసీమలోని చిన్నతరహా ప్రాజెక్టు క్రింద మొత్తం ఆయకట్టును వినియోగించుకోవడం జరిగిందన్నారు.

మైలవరం ప్రాజెక్టు విషయమై తాము శక్తివంచన లేకుండా కృషి చేస్తామని, ఈ సంవత్సరం యీ ప్రాజెక్టుకు కోటి రూపాయలు ముఖ్యమంత్రి మంజూరు చేయడానికి కృషి చేస్తామన్నారు.

వర్షానావర్షిక సంవత్సరంలో కేవలం 15 లక్షల రూపాయలు మాత్రమే మంజూరు చేయడం జరిగిందని, ఇ నిర్వహణ ఖర్చులకు మాత్రమే సరిపోతుందని జిల్లా పరిషత్ అధ్యక్షులు డాక్టర్ డి. ఎస్. రెడ్డి పేర్కొన్నారు. పని ప్రారంభించడానికి కోటి రూపాయలను మంజూరు చేయవలసిందిగా కోరారు. పులివెందల కాలువ పథకానికికూడా ఆమోదముద్రకోసం కృషి చేయవలసిందిగా మంత్రిని కోరారు.

ముద్దనూరు సమితి అధ్యక్షులు శ్రీ పి. జి. రామకృష్ణారెడ్డి మంత్రికి స్వాగతం చెప్పారు. మైలవరం ప్రాజెక్టువల్ల నీటి ముంపునకు గ్రామాలకు సరియైన విధంగా పునరావాసాది సౌకర్యాలు కలుగ జేయాలనిఅన్నారు.

ప్రాజెక్టు ఉత్తర దక్షిణ వైపులగల కాలువలకు రెండు మైళ్ళలోపున్న గ్రామాలకు కనీసం ఒక పంటకన్నా నీరు సరఫరాచేయాలన్నారు. రిజర్వాయర్ దక్షిణపు కాలువ నుంచి గుడంచేనుపు డాముకు నీరు సరఫరా చేయాలన్నారు.

శాసన సభ్యులు శ్రీ డి. బసిరెడ్డి, శ్రీ కె. రామయ్య, శ్రీ రామసుబ్బారెడ్డి, పంచాయితీ సమితి అధ్యక్షులు శ్రీ టి. పుల్లారెడ్డి, జిల్లా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ దిబ్బారెడ్డి, ఆర్. డి. ఒ., తదితర అధికార, అనధికార ప్రముఖులు జమ్మల మడుగులో శ్రీ విజయభాస్కరరెడ్డికి స్వాగతం చెప్పారు.

సాధారణ భీమా బిల్లులో సవరణలు

ఉప ప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్‌కి దక్షిణ భారతవాణిజ్య, పరిశ్రమల మండలి వాచన

మద్రాసు, మే 1: 1968 సంవత్సరం భీమా (సవరణ) బిల్లు ప్రస్తుత రూపంలో అమలు జరపడంవల్ల, సాధారణ భీమా వ్యాపారానికి "చెప్పలేనంత హాని కలుగుతుందని" అందువల్ల ఈ బిల్లును సవరించాలని ఈ దక్షిణభారత వాణిజ్య, పరిశ్రమల మండలి ఉపప్రధానమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్‌కి సమర్పించిన వినతిపత్రంలో సూచించింది.

వోటింగ్ హక్కులను, వాటాలను నిషేధించ గోరుతున్న ఈ బిల్లులోని నాలుగవ క్లాజును గురించి ప్రస్తావిస్తూ సాధారణ భీమా విస్తరణ (రేయస్సు) దృష్ట్యా వాటాల పై నిషేధాలను తొలగించాలని విజ్ఞప్తి చేసింది.

ఈ బిల్లులోని 6 వ క్లాజు కింద ప్రతి భీమా సంస్థ నాలుగేళ్ళలోగా 20 లక్షల రూపాయలు రిజర్వు బ్యాంక్ వద్ద డిపాజిట్ చేయాలని సూచిస్తుందని చిన్న భీమాసంస్థలు అమలు జరపడం కష్టం కనుక దీనిని కొంత సడలించాలని కోరింది.

భీమా సంస్థకు చెందిన ప్రతి అధికారిపైన డైరెక్టర్లు, స్థాన అధికారి నియామకం విషయంలో అజమాయిషీ పుంచుకునేందుకు వీలుగా 16 వ క్లాజును మార్పు చేయాలని కూడా సూచించింది.

విలీనీకరణ విషయంలో కంట్రోలర్ ఏక పక్షంగా హక్కులుదత్తం చేయడానికి అధ్యంతరం తెలుపుతూ, విలీనీకరణకు పథకం రూపొందించడానికి ముందు భీమా సంస్థల అభిప్రాయం తప్పక పరిగణనలోకి తీసుకోవాలని కోరింది.

అగ్ని ప్రమాద భీమా స్కీముయందు పై కమిషన్ రెట్టు తగ్గించడంవల్ల, ఏజంట్లు ఉత్సాహం చూపడానికి అవకాశం కలుగుతుందని, 50 వేల రూపాయలు మించిన స్కీముయందు పై కోటింగ్ రాయితీ నిర్మూలించాలని సూచించింది. (యు. ఎస్. ఐ.)

గన్నవరం అసెంబ్లీ స్థానం ఉపఎన్నిక

జూన్ 2 న పోలింగు:
ఎన్నికల కమిషనర్ ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 1: గన్నవరం నియోజకవర్గం నుంచి రాష్ట్ర అసెంబ్లీకి ఉప ఎన్నికకి సంబంధించిన కార్యక్రమంలో ఆయా తేదీలను ఎన్నికల కమిషనర్ ప్రకటన చేశారు.

శ్రీ వెలిచెల సీతారామయ్య మృతి వలన ఈ నియోజక వర్గంలో ఖాళీ ఏర్పడింది.

నామినేషన్‌లు దాఖలు చేయుటకు ఆఖరు తేదీ మే 7 నామినేషన్‌ల పరిశీలన మే 8, అభ్యర్థుల ఉపసంహరణకు ఆఖరు తేదీ మే 10, అవసరమయితే పోలింగు జూన్ 2వ తేదీజరుగుతుంది. జూన్ 5 లోగా ఎన్నిక పూర్తి కావలసి ఉంటుంది.

ఉదయం 8 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య పోలింగు జరుగుతుందని ఎన్నికల కమిషనర్ ప్రకటన చేశారు.

వాషింగ్టన్, ఏప్రిల్ 30: అమెరికాలోనూ, దూరప్రాచ్యంలోనూ జరుపుతున్న పర్యటనను త్రగ్గించుకుని మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ అన్నాదురై మే నెల 12న భారత్‌కు తిరిగి వస్తున్నారు.

మద్రాసులో జరుగనున్న రాష్ట్రాల విద్యా మంత్రుల సమావేశానికి ఏర్పాట్లు చేయటానికై ఆయన తిరిగివచ్చుట నుంచి దని మద్రాసు సుంకిలివర్గం ఆయనకు తెలిపినట్లు అమెరికా విదేశాంగ అధికారులు పేర్కొన్నారు. (యు.ఎస్.ఐ)

తిమ్మారెడ్డిపై రాజ్యసభలో విచారణ

(1 వ పేజీ తరువాయి)

దని చెప్పిన మంది సభ్యులు భావించారు. సమస్యను తొక్కి పారవేయవచ్చునేభావాన్ని కొందరు వెలిబుచ్చారు.

శ్రీ శుక్లా మాట్లాడుతూ, ఎవరికీ రక్షణ యివ్వాలని కేంద్రం కోరడం లేదని చెప్పారు. ముఖ్యమంత్రి ఎవరి పక్షం వహించ లేదని, సమస్య తీవ్రత పట్ల అందరికీ ఒక విధమైన అభిప్రాయం ఉన్నదని, త్వరగా యిది ముగిసిపోవాలని అందరూ కోరుతున్నారని ఆయన పేర్కొన్నారు.

నివేదిక త్వరగా అందజేయాలనిముఖ్యమంత్రి ఢిల్లీలో ఉన్నప్పుడు కేంద్రం గట్టిగా కోరిందని, కాని తాము కొన్ని గ్రామాలను తప్పనిసరిగా సందర్శించవలసి ఉన్నదని, ఆ తర్వాత సాధ్యమైనంత త్వరగా నివేదిక పంపుతామని ఆయన చెప్పారని శ్రీ శుక్లా అన్నారు. ఈ విషయంలో ఆలస్యం జరిగినందుకు విచారిస్తున్నామని ఆయన తెలిపారు.

సమస్యను ముఖ్యమంత్రి కూడా కేంద్రంతో సమానంగా తీవ్రంగా పరిగణిస్తున్నారని, అందువల్లనే నిర్ణయానికి రాబోయే ముందు ఆయన అభిప్రాయాలపై కేంద్రం ఆధారపడుతున్నదని శ్రీ శుక్లా అన్నారు.

సభాధ్యక్షులు శ్రీ వి. వి. గిరి చర్చ అంతంలో మాట్లాడుతూ, ప్రభుత్వం 'నిద్ర పోదని' అవసరమైన అన్ని చర్యలు త్వరగా గైకొనగలదనిఆశిస్తున్నామని పేర్కొన్నారు.

పత్రికా వార్త నిజమేనని శ్రీ రెడ్డి తో యిష్టాగోష్టిగా మాట్లాడిన నలుగురైదు గురు పత్రికా రచయితలు చెప్పారని శ్రీ అర్జున్ అరోరా అన్నారు. ఈ ఆరోపణ తీవ్రత దృష్ట్యా, కేంద్రం శ్రీ రెడ్డి బర్తరఫ్‌కు రాజ్యాంగంలోని 356వ అధికరణం క్రింద ఒక ఆదేశాన్ని జారీ చేయాలని ఆయన కోరారు.

ఈ వార్తను గురించి, యితర విషయాలను గురించి పరిశీలన జరపడానికి పార్లమెంటు సభ్యులతో ఒక సంఘాన్ని నియమించాలని శ్రీ చిత్తబసు కోరారు. రాజ్యాంగంలో 164 (1) అధికరణం క్రింద తన అధికారాలను వినియోగించి రాష్ట్ర గవర్నర్ శ్రీ రెడ్డిని బర్తరఫ్ చేసి ఉండవలసిందని ఆయన చెప్పారు.

ప్రజలలో విశ్వాసం పునరుద్ధరించడానికి, పరిజనులలో గౌరవ భద్రతా భావాలను పునరుద్ధరించడానికి ప్రభుత్వం ఏమి చర్యలు గైకొంటుందని శ్రీ పి. సి. మాథుర్ (కాం) అడిగారు.

శ్రీ బంకా బిహారీ దాస్ (పి. ఎస్. పి) మాట్లాడుతూ, శ్రీ రెడ్డి 'సిగ్గులేని' వారని అన్నారు. నేరం చేయక పోయినా మంత్రి రాజీనామా చేసివుండవలసిందని, అధికారం నుంచి తప్పుకొనమని కాంగ్రెస్ మంత్రిని కోరాలని ఆయన చెప్పారు. (యు. ఎస్. ఐ)

ఆంధ్ర ముఖ్యమంత్రి ఈ సమస్యపై దర్యాప్తుకన్నా తమ పర్యటన ముఖ్యమని భావించారా అని శ్రీ బి. కె. గాయిక్వాడ్ (రిపబ్లికన్) ప్రశ్నించారు.

శ్రీ భూపేష్‌గుప్తా (కమ్యూ) మాట్లాడుతూ, కొద్ది రోజుల క్రితం తాము హైదరాబాద్‌లో ఉన్నప్పుడు, శ్రీ రెడ్డి అలాంటి వ్యాఖ్య చేసి ఉండరన్న నమ్మకం ఎవ్వరూ వెలిబుచ్చలేదని, శ్రీ రెడ్డి అలాంటి ప్రకటనలు చేసే వారేనని ఒక కాంగ్రెస్ వాది కూడా అన్నారని చెప్పారు.

శ్రీ గౌరీ మురహరి (ఎస్. ఎస్. పి) మాట్లాడుతూ, ముఖ్యమంత్రి కూడా శ్రీ రెడ్డికి చెందిన వర్గానికే చెందిన వారని, అందువల్ల పత్రికా వార్తపై దర్యాప్తుకు ఒక సీనియర్ కేంద్ర మంత్రిని పంపాలని అన్నారు.

పాకిస్తాన్‌కు పాటన్ టాంకుల సప్లయి

భారత్ ఫిర్యాదుపై అమెరికా సమాధానం అసంతృప్తికరం: లోక్‌సభలో మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, మే 1: పాకిస్తానికు అమెరికా సైనిక సప్లయిలు కొనసాగించడంపై భారత్ చేసిన ఫిర్యాదుకు వాషింగ్టన్ ఇచ్చిన సమాధానం సంతృప్తికరంగా లేదని విదేశ వ్యవహారాల శాఖ సహాయమంత్రి శ్రీ బి ఆర్. భగత్ నేడు లోక్‌సభలో ప్రకటించారు.

పాకిస్తాన్‌కు 100 అమెరికన్ పాటన్ టాంకులు విక్రయించిన ఇటలీ, తదితర దేశాలతో ఈ ఆయుధ సప్లయిల సమస్యను గురించి ప్రభుత్వం సంప్రతిస్తున్నదని శ్రీ భోగేంద్ర జా, తదితరుల ప్రశ్నకు సమాధానంగా ఆయన తెలిపారు.

సోవియెట్ యూనియన్ పాకిస్తాన్‌కు ఆయుధ సప్లయిలు అంగీకరించినట్లు వచ్చిన వదంతులవిషయమై దర్యాప్తు చేయడం జరుగుతున్నదని కూడా ఆయన చెప్పారు.

ప్రభుత్వం వద్ద కల సమాచారాన్నిబట్టి అమెరికా అనుమతితో ఇటలీ 100 టాంకులను పాకిస్తాన్‌కు విక్రయిస్తుందని, అయితే ఈ ఒప్పందం వివరాలు ఇంకా ఖరారు కాలేదని శ్రీ భగత్ అన్నారు.

భారత్‌తో మామూలు సంబంధాలను నెలకొల్పుకొనడానికి పాకిస్తాన్ వ్యతిరేకంగా వుండడం, ఈ ఉపఖండంలో సైనిక కేంద్రీకరణ పట్ల చైనా ఆసక్తి చూపడం దృష్ట్యా పాకిస్తాన్ టాంకులను సంపాదించడంవల్ల ఉభయ దేశాల మధ్య ఉద్రిక్తత, అపనమ్మకం పెరగడానికి మాత్రమే దారి తీస్తుందని ఆయన చెప్పారు. పాకిస్తాన్‌కు ఆయుధ సప్లయిలు చేసిన పుడల్లా "ఉద్రిక్తతకు" దారి తీస్తున్నదని ఆయన అన్నారు.

శ్రీ పి. డి. హిమసింహా మాట్లాడుతూ పెషావర్‌లోని అమెరికన్ ఎంబ్రాయిడ్ విభాగాన్ని భారత్‌పై గూఢచారి చర్యలకు పాకిస్తాన్ వినియోగిస్తున్న దృష్ట్యా పాకిస్తాన్ మాటలపై ఆధారపడవలసిన అమెరికాను భారత్ కోరిందా? అని ప్రశ్నించారు.

శ్రీ భగత్ సమాధానమిస్తూ ఈ విషయం అందరికీ తెలిసినదేనని, అమెరికన్లకు వారి శ్రేయస్సును గురించి వారికి తెలుసునని అన్నారు.

అమెరికాతో సంబంధాలు తెంచుకోవాలని శ్రీ జా చేసిన సూచన వేరే వ్యవహారమని శ్రీ భగత్ పేర్కొన్నారు. అయితే ప్రభుత్వం చాల అప్రమత్తంగా వున్నదని ఎలాంటి దురాక్రమణ సంభవమైనా పేర్కొనగలదనిఆయన సభకు హామీ ఇచ్చారు.

అమెరికా తన సమాధానంలో పాకిస్తాన్‌కు ఇవ్వనున్న 100 టాంకులు, 1965 లో అది పొగొట్టుకున్న 100 టాంకులను భర్తీ చేయడానికి ఉద్దేశించినదని తెలిపింది. దీని వల్ల పాకిస్తాన్ సైనిక శక్తి పెరగదనిభారత్‌కు అది హామీ ఇచ్చింది. అమెరికా కనుక సహాయం చేయకపోతే పాకిస్తాన్ చైనాచేతులలోకి పోగలదన్నది అమెరికా చెప్తున్న మరొకవాదం.

పాకిస్తాన్‌కు కనుక కొత్తగా టాంకులు ఇచ్చినట్లయితే దానివల్ల పాకిస్తాన్ సైనికశక్తి పెరగగలదని భారత్ పేర్కొన్నది. చైనా ప్రభావంనుంచి పాకిస్తాన్‌ను దూరంగా వుంచాలని అమెరికా కృషి చేస్తున్నప్పటికీ పాకిస్తాన్ చైనానుంచి సహాయం పొందుతున్నదని కూడా భారత్ తెలియజేసింది.

సభలు - సమావేశాలు

విజయవాడలోని శ్రీ దుర్గామల్లేశ్వర వోరియంటల్ హైస్కూలు, శ్రీ శివానంద సంస్కృత ఎలిమెంటరీ స్కూలు, వార్షికోత్సవ సభలు 2 వ తేదీ సాయంత్రం 5 గంటలకు రాష్ట్ర విద్యామంత్రి శ్రీ తాళేటి వీరరాఘవ అధ్యక్షులుకతన జరుగుతాయి.

కూడా తమ వెంట వచ్చాడనీ, అయితే అతని ఖర్చు అతడే పెట్టుకున్నాడు గాని, ప్రభుత్వం అతని ఖర్చు భరించలేదని ఆర్థిక మంత్రి తెలియజేశారు. "అతనికి అక్రమంగా ఇచ్చిందేమీలేదు. ఎలడెక్కాడా అనుమతి లేని ఖర్చు చేయలేదు. అందుకు నేనే సాక్షిని" అని వివరించారు.

శ్రీ దేశాయ్ తమ ప్రసంగం కొనసాగిస్తూ, ఇటీవల తాము విదేశాలకు వెళ్లేముందు, తమ కుమారుడు ఒక అప్యాయంపై జపాన్, తైవాన్, కొరియా దేశాలలో పర్యటించడానికి వెళ్లాడనీ, ఏప్రిల్ 1 నుంచి 24వ తేదీవరకూ కొనసాగిన ఆ పర్యటన సందర్భంగా అతడు మనిలా వచ్చాడనీ, అప్పుడు "నేను అక్కడ ఉన్నాన"నీ శ్రీ దేశాయ్ చెప్పారు.

"నన్ను చూడడానికి అతడు వచ్చాడు. ప్రభుత్వం అతనికేమీ డబ్బు ఇవ్వలేదు." అని కూడా అన్నారు.

ప్రధానమంత్రి అనుమతితో తమ కుమారునికి దౌత్యపరమైన పాస్‌పోర్టు ఇవ్వాలన్న ప్రతిపాదన ఒకటి సదివాలయంనుంచి వచ్చిందని శ్రీ దేశాయ్ చెప్పారు.

"అయితే అతనికి పాస్‌పోర్టు తీసుకొనడానికి నా కుమారుడు నిరాకరించాడు. అతడు తన సొంత పాస్‌పోర్టుపై విదేశాలకు వెళ్లాడు. విదేశాలలో అతడు ఏ అధికార ప్రతినిధిగార్లకీ బాధ్యత వహించలే"నని కూడా ఆయన వివరించారు.

తమ కుమారునిపై ఏ వ్యక్తి అయినా ఈ ఆరోపణలు చేయడం కేవలం బాధ్యతారహితమైన విషయమనీ, రాజకీయాలు 'ఇంత నీచమైన స్థాయి'కి దిగజారడం తమకు బాధకరంగా ఉన్నదనీ శ్రీ దేశాయ్ అన్నారు. గత 20 సంవత్సరాలుగా పైగా తమను వ్యతిరేకిస్తున్న ఒక పత్రిక (పాత ప్రధాని ప్రారంభించి ఆధారంగా చేసుకుని శ్రీ కిషోరీలాల్ ఈ ఆరోపణలు చేశారని తమకు తెలుసునని కూడా ఆయన చెప్పారు.

దినఫలం

నూతన వ్యవహారాలకు: మే 2 గురువారం—ఉదయం గం 6—44 వరకు తిథి మంచిది కాదు. తరువాత మంచిది. ఉదయం గం. 7—29 వరకు నక్షత్రం మంచిది. తరువాత మంచిదికాదు. 3 శుక్రవారం—ఉదయం గం 8—43 వరకు తిథి మంచిది. తరువాత మంచిదికాదు. ఉదయం గం. 10.01 వరకు నక్షత్రం మంచిదికాదు. తరువాత మంచిది.

ప్రయాణాలకు: మే 2 గురువారం—ఉదయం గం 6—44 వరకు తిథి మంచిదికాదు. తరువాత మంచిది. ఉదయం గం 7—29 వరకు నక్షత్రం మంచిది. 3శుక్రవారం—ఉదయం గం 8—43 వరకు తిథి మంచిది.

(వర్జ్యమును, దుర్ముహూర్తమును, గమనించవలెను.)

జన్మదినఫలం: మే 2—శు సంవత్సరం వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు జాగానే ఉంటాయి. దాని కొంత మంది మిత్రుల వ్యవహారాల్లో మీరు శ్రమకు గురికాగలరు. వ్యాపార నిర్వహణ ప్రయత్నాలు అనుకూలంగా ఉంటాయి. సాహసములో కూడిన వ్యవహారాలు మొత్తం మీద లాభిస్తాయి. ఉద్యోగంలో మెప్పుకురాని కార్యభారాన్ని వహించవలసి వస్తుంది. ఆరోగ్యం బాగా ఉంటుంది. కుటుంబ వ్యవహారాల్లో అధిక వ్యయం జరుగుతుంది. విద్యార్థులు సామాన్యంగా కృతార్థులు కాగలరు.

2_5_1968 గురువారం

ఈ సం. 1890 వైశాఖ మాసం 12

మేషం

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు చురుకుగా సాగుతాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. సంతోషకరమైన వార్తలను వింటారు. అశ్వినీ నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

వృషభం

భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు అనుకూలంగా ఉంటాయి. రావలసినడబ్బు సమయానికి అందుతుంది. కుటుంబ వ్యవహారాలు సంతృప్తి కరంగా ఉంటాయి. కృత్తికా నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

మిథునం

ఇది వరకు మీ కార్యక్రమాల్లో యేర్పడిన అవరోధాలు తొలగిపోతాయి. వ్యాపారంలో ఆదాయం బాగా ఉంటుంది. బంధు మిత్రులను కల్సి కొంటారు. ఆరోగ్యం బాగా ఉంటుంది. ఆర్ద్రానక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

కర్కాటకం

అన్ని వ్యవహారాల్లోను ఆకస్మికంగా చికాకులు యేర్పడతాయి. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. ప్రయాణాల్లో ప్రయాసకు గురికాగలరు. ఆశ్లేషా నక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

సింహం

వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. వ్యాపారంలో ఆదాయం పెరుగు తుంది. ఆర్థిక వ్యవహారాలు బాగా ఉంటాయి. మాట విషయాలను తెల్సు కొంటారు. పుబ్బా నక్షత్ర జాతకులు మాత్రం జాగ్

టీచర్లకు ఇచ్చిన హెచ్చు జీతాలు

రాబట్టటం నిల్పివేయుటకు అధికారి సమ్మతి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 29: ఆంధ్రప్రదేశ్ నాన్‌గెజిటెడ్ టెక్నికల్ ఆఫీసర్ల సంఘం (ఎన్.ఎస్.జి.టి.ఒ. ఎ.) విజ్ఞప్తిని పురస్కరించుకొని డబ్ల్యు. డి. ఎస్. ఐ. సి. (టి) స్కూల్ సూపరింటెండింగ్ ఇంజనీరు తమ స్కూలులోని టీచర్లకు ఇవ్వబడిన హెచ్చుజీతాలు తిరిగి రాబట్టటం నిలిపి వేయుటకు అంగీకరించారు. గత ఏడు నెలల క్రిందటి నుండి టీచర్లకు రు: 80—135 జీతాల స్కేలు అమలు చేయబడుతోంది. దాని యిచ్చుటకు కొన్ని కొత్త అర్హతలు నిర్దేశించటం వలన టీచర్లకు అట్టి అర్హతలు లేనివారుంటే వారి జీతాలు రు: 70—100 స్కేలులో ఏర్పాటు చేయాలని ఉత్తర్వులు జారీ అయినై.

హెచ్. ఎస్. సి. అర్హత మాత్రమేగల ఎస్. డి. సి.లకు ఇచ్చే స్కేలుకంటే తాము పొందుతున్న రు: 80—135 స్కేలు తక్కువ అనీ, టీచర్లు హెచ్. ఎస్. సి. పరీక్ష ప్యాసవటమేకాక నేరే డ్రాయింగ్ పరీక్షలో కూడా ఉత్తీర్ణులయినవారని సంఘం తన విజ్ఞప్తిలో వివరించింది.

ఈ విషయంలో సంఘం ప్రతినిధివర్గం ఒకటి ప్రధాన కార్యదర్శి శ్రీ సయ్యద్‌జియాయుద్దీన్ ముబారక్‌నాయక్‌ల్లో పి. డబ్ల్యు. డి. (జనరల్) డెప్టీ చీఫ్ ఇంజనీర్‌ను కూడా కలుసుకుని విజ్ఞప్తి చేసింది.

—:o:—

8 బందిపోటులకు 7 సం॥ల కఠిన శిక్ష విధింపు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 30 : 8 మందికి బందిపోటు దొంగతనం నేరంపై మెజిస్టేషన్స్ జడ్జి ఏడేసి సంవత్సరాల కఠిన శిక్ష విధించారు. నార్సాపూర్‌లోని సామనారాయణ ఇంటిపై బందిపోటు దాడిచేసినందుకు వీరిని శిక్షించడం జరిగింది. ఈ కేసును ఇన్‌స్పెక్టర్ బాబూరావు దర్యాప్తుచేశారు. డి.ఎస్.పి. అబ్బాస్‌బేగ్ పర్యవేక్షించారు.

—:o:—

హరిజనుల పట్ల అన్యాయాలు

మంత్రి వి. బి. రాజు ఖండన

హైదరాబాద్, ఏప్రిల్ 30 : హరిజనుల పట్ల జరిగినట్లు చెప్పబడుతున్న అన్యాయాలు నిజమే అయినట్లయితే, అవి చాలా దురదృష్టకరమైనవేనని రాష్ట్ర రెవిన్యూ మంత్రి శ్రీ వి.బి. రాజు నేడిక్కడ చెప్పారు.

బనవేశ్వరం దేవాలయ, 8వ శతాబ్ది ప్రజల సభలో మాట్లాడుతూ, నేరస్థులను క్షమించకూడదనీ, ఇందుకు కోర్టు న్యాయమే అన్నారు.

హరిజనులకు జరిగే అన్యాయాలను అరికట్టాలంటూ, సమాజంలో బలపడటానికి ప్రభుత్వము పూర్తి రక్షణ ఇస్తుందని ఇచ్చారు.

ఈ ఉత్సవాలను గవర్నర్ శ్రీ ఖండూభాయ్‌దేశాయ్ ప్రారంభించారు.

—:o:—

విజయవాడలో ముఖ్యమంత్రి కార్యక్రమం

విజయవాడ, ఏప్రిల్ 30: ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి మే 2 వ తేదీ ఉదయం 7 గంటలకు విజయవాడ విచ్చేస్తారు. 9 గంటలకు హోటల్ మనోహరమ్‌కు ప్రారంభోత్సవం చేస్తారు. 10 గంటలకు పటమటలో స్టేట్ బ్యాంకు ఉద్యోగుల నివాస గృహాలనీకి ప్రారంభోత్సవం చేస్తారు. 11 గంటలకు గొల్లపూడిలో శ్రీ పోసాని నరసింహారావు చౌదరి హై స్కూల్ భవనానికి ప్రారంభోత్సవం చేస్తారు. మధ్యాహ్నం 2.30 గంటలకు గన్నవరం నుండి విమానంలో హైదరాబాదు వెళ్తారు.

జిల్లా అభివృద్ధి మండలుల ఏర్పాటువల్ల పరిషత్‌ల అధికారాలకు ముప్పు లేదు

అనంతపురం సభలో ముఖ్యమంత్రి హామీ

అనంతపురం, ఏప్రిల్ 30: జిల్లా అభివృద్ధి మండలుల ఏర్పాటు వలన, జిల్లా పరిషత్‌ల అధికారాలను, గౌరవ మర్యాదలను తగ్గించాలన్నది ప్రభుత్వ ఉద్దేశం కాదనీ, ఆ మండలులు పరిషత్‌ల స్థానే ఏర్పాటు గావటం లేదనీ, ఈ విషయంలో అపోహలు అవసరమనీ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి యిక్కడ ఉద్ఘాటించారు.

ఆదివారం నాడు జిల్లా పరిషత్ నూతన భవనాలకు ప్రారంభోత్సవం చేస్తూ ముఖ్యమంత్రి పై విధంగా చెప్పారు.

(ముఖ్యమంత్రి ప్రసంగం కొంత సన్నియుచ్చారణ—సం)

జిల్లా పరిషత్ నూతన భవన ప్రారంభోత్సవ సభకు పురప్రముఖులు, అధికారులు, ప్రజాప్రతినిధులు పలువురు వచ్చారు. సంగీత వాద్య నాదములతో స్వాగతం యివ్వబడింది. ప్రారంభానంతరం జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ తిరమల రామచంద్రారెడ్డి మంత్రులు గౌర్నాక్కర్లని పరిచయమొనర్చారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు భవన నిర్మాణమునకు రెండు లక్షల 82 వేలు ఖర్చయినదని తెలిపారు..

సుంకులందరికీ శ్రీ రత్నాకరం, పుల్లమరాజు రామరుచించిన సందర్భరత్నములను అందార.

మహిళల తరపున ఒక విజ్ఞప్తి సమర్పిస్తూ ఈయూర్ స్త్రీలకు ప్రత్యేకముగా ఒక సాంకేతిక పాటశాల స్థాపించవలెనని కోరారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు తమ ప్రసంగంలో యిట్లా అన్నారు.:—"భవన ప్రారంభోత్సవము లాంఛనంగా నాచే చేయించినందుకు కృతజ్ఞుణ్ణి, భవనము చాలా బాగున్నది. అందులోని వసతులు అవసరాలు గొప్పవిగా ఉన్నవి. భవనము హుందాకు తగినట్లు ఇదుల సమావేశపై చేయు తీర్మానములు కూడా ఉన్నత స్థాయిలో నుండగలవని ఆశిస్తున్నాను.

"ఇటీవల కరువు పరిస్థితి తెలుసుకోవాలని వచ్చాం. అనంతపురము చల్లా నిరంతర క్షామపీడిత ప్రాంతము. రాష్ట్రంలో పలు కొన్ని ప్రాంతాలున్నవి గాని అటవి కొన్ని కొన్ని సంవత్సరాలు కాలక మేర్పడును. ఈ కరువు శాశ్వతముగా నివారించుట ఎట్లని చాలా యోచించాము. రాష్ట్ర ప్రభుత్వము చేయునది లాత్కాలిక ఉపశమనమే. కాబట్టి దీనిని కేంద్రప్రభుత్వ ప్రాజెక్టుగా, కేంద్ర ప్లానింగ్ కమిటీ యోచించి నిర్వహించినే గాని శాశ్వత నివారణ రాష్ట్రప్రభుత్వము చేయలేదని భావించాము. అందువల్ల ఇరుగు పొరుగు రాష్ట్రాలను కలిపి 1966 లో తిరుపతిలో ఒక సభ జరిపి ఈ పని కేంద్రప్రభుత్వం పూనవలెనని తీర్మానించి వారిని కదల్చాము. స్థూలంగా వారు అంగీకరించారు. నాలుగు ప్రణాళికలో రు. 200 కోట్ల పథకము సంకల్పింపబడెను. తర్వాత చైనా పాకిస్తాన్‌ల దెబ్బలవల్ల దేశ రక్షణకై ఎక్కువ ఖర్చు చేయవలసి వచ్చుటచే అంచనా కొంతతగ్గింపబడెను. కేంద్ర ప్రణాళికలో ఇది ఒక భాగంగా ఇమిడిపోవాలను ప్రయత్నము ఫలించింది. రు. 8 కోట్లు ఈ ఏడాది ఖర్చు నిర్ణయింపబడింది. ఇంకను సంప్రతింపుల వల్ల మరి కొంత రాబట్టగలమని ఆశిస్తున్నాం. అదే విధంగా నాగార్జునసాగర్‌కు కూడా అదనంగా రు. 5 కోట్లు లభించగలవని ఆశ గలదు. ఈ జిల్లాకు రు. 34 లక్షలు కేటాయించి జిల్లా కలెక్టర, క్షామ నివారణకు ఖర్చు పెట్టవచ్చునని ఆయన ఏకమ చేయబడినది. కాని అంతో ఇంతో పండిన తాలూకాలు గూడ కరువు కరవని ఆందోళనపడక నిజంగా కరువు బాధతో కష్టపడుతున్న ప్రాంతాలకు నివారణ జరుగునట్లు తోడ్పడగోరుచున్నాను.

"రాష్ట్రమొత్తంగా గ్రామీణ విద్యుచ్ఛక్తి విస్తరణ జరుగ గలదు. ఈ ఏడు ఎలెక్ట్రిసిటీ పరిస్థితి మెరుగైనది. ఈ జిల్లాకు 50 లక్షలు కేటాయింపబడినవి. 75 గ్రామాలకు విస్తరింపబడును. ఆ కేటాయింపు సద్వినియోగపరచుకోవలెనని కోరుచున్నాను.

"అనంతపురంలో స్త్రీలకళాశాల స్థాపనకు శ్రీ సాయిబాబా 2 లక్షలు ఇవ్వజూపినారు. కాబట్టి కళాశాల స్థాపనకు ఒప్పుకొందామనే ఉద్దేశము ఏర్పడినది. మన పిల్లలకంటే అమ్మాయిలు శ్రద్ధతో విద్యా వ్యాసంగము చేస్తారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రగతి సమర్థ్రగ్రత్తలు తీసుకొన గోరుచున్నారు. రాజకీయ పార్టీల పోట్లాటలు మనకు కలదు. కాని కొంతకాలంగా వారు తమ తప్పును గ్రహించినట్లు తెలుస్తున్నది. అది మంచిది.

"ప్రభుత్వము రెవిన్యూ అడ్మినిస్ట్రేషన్‌లో సూచనలు తీసుకొంటున్నది. పారిజాత గరిమ సంస్థేమ కార్యములు అచ్చిరముగా నిర్వహింపబడుతున్నవి. సహకార రంగంలో శ్రేష్ఠులు బుజాలు అభ్యసనమవుతున్నాయి. అన్ని సద్వినియోగ మయిన్నే అయకట్టులు సస్యశ్రీ, మొనరి, అభివృద్ధికి దోహదపడగలవని ఆశిస్తున్నాను. అన్నిటికి ప్రజా సహకారం అవసరము. మహారాష్ట్రమొదలు సహకారాలు బాగా వృద్ధి చెందినవి. మన రాష్ట్రంలో సహకారం బాగుపడగలదని ఆశిస్తున్నాను. రిజర్వు బ్యాంకు 40 కోట్ల బుణమును మంజూరు చేసినది. మీ రుణంతో సహకారము పల్లె రాష్ట్ర లో సుస్థిరప్రభుత్వ మేర్పడినది. దానికి బ్రతుకుదాము."

సంత్రి శ్రీ విజయభాస్కరరెడ్డి అంతకు ముందుగా మాట్లాడుతూ జిల్లా పరిషత్తులు సమర్పించు ఎస్టిమేట్సు అనుకూలమయిన గ్రీన్ టాక్స్, ప్రాపర్టీ టాక్సులవల్ల, సెస్సులు నాల మేలు పొందాలనీ వాటిని సరిగా వినియోగించుకోవలెనని కోరారు.

పరిషత్ ఉపాధ్యక్షులు శ్రీ పాదర్లక్ష్మి కృష్ణ వందన సమర్పణ గావించిరి.

—:o:—

డాక్టర్ అనూప్‌సింగ్

అఖిలబారతి శాంతి మండలి అధ్యక్షునిగా ఎన్నిక

హైదరాబాద్, ఏప్రిల్ 29: అఖిల భారత శాంతి మండలి ప్రెసిడియం కార్యదర్శివర్గం అధ్యక్షులుగా, సోవియట్‌సభ్యుడు డాక్టర్ అనూప్‌సింగ్ నేడు ఏకగ్రీవంగా ఎన్నికలయినారు. ప్రెసిడియంలో 30 మంది సభ్యులు వున్నారు.

ప్రెసిడియంకు కొత్తగా ఎన్నికైన సభ్యులలో శ్రీయుతులు కృష్ణమోహన్, బి. వి. సుబ్బారెడ్డి, పశ్చిమబెంగాల్ మాజీశాసన సభాపతి శ్రీ విజయు జెనర్జీ, పార్లమెంటు సభ్యుడు ఆనంద్‌నారాయణముల్లా, ముక్కుం మొహియుద్దీన్ వున్నారు.

శ్రీ బిశ్వాస్, శ్రీ అమృతనాహా, శ్రీ ఒ.పి. పదివాల్ ప్రధానకార్యదర్శులుగా ఎన్నికయినారు.

శ్రీ జె. డి. మాలవ్యా, ఆఫ్రికా ఆసియా సమైక్యతా సంఘం భారతీయ విభాగానికి అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయినారు.

శ్రీశైల క్షేత్రంలో జయాభిషేక మహోత్సవము

మే 5 నుంచి 16 వరకు

నిర్వహణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 30 : శ్రీశైలం శ్రీ భ్రమరాంబా మల్లికార్జునుల దేవాలయంలో మే 5 నుంచి 13 వరకు పన్నెండు జ్యోతిర్లింగాలు "జయాభిషేక మహోత్సవము" జరుగనున్నది. రోజు తేదీ ఉదయం విఘ్నేశ్వర పూజ. లాంచే స్థాపనము, బుత్విక్‌వరణము, సేనాధిపతి శ్రీ కొండపల్లి నాయుడేనాసు ప్రారంభిస్తారు. ప్రజలోజు నిత్యాంగములు సేత పురాణ ధర్మోపన్యాసములు, స్వామివారికి కీరాజన మంత్ర పుష్ప సమర్పణ, 16వ తేదీ ఉదయం క్రతువుయొక్క పూర్ణాహుతి, రాత్రి శ్రీ భ్రమరాంబా మల్లికార్జునుల కళ్యాణ మహోత్సవములు జరుగునవి. ఈ క్రతువు అనగ పండితులు శ్రీ తంగిరాల సుబ్రహ్మణ్యశాస్త్రిగారి అధ్యక్షతలో జరుగుతుంది.

—:o:—

అనంతపురం హరిజనుని మృతి

న్యాయ విచారణకై నాగిరెడ్డి విజ్ఞప్తి

అనంతపురం, ఏప్రిల్ 28 : గత వారం జలాల్‌పురం గ్రామంలో ఒక హరిజన వ్యక్తి మృతికి దారితీసిన పరిస్థితులు గురించి న్యాయ దర్యాప్తు జరిపించాలని అతివాద కమ్యూనిస్టు శాసనసభ్యుడు శ్రీ టి. నాగిరెడ్డి గట్టిగా కోరారు.

మంగళవారంనాడు బ్రహ్మాండమైన ఒక బహిరంగ సభలో శ్రీ నాగిరెడ్డి మాట్లాడుతూ, ఆ వ్యక్తి హత్యకు బాధ్యులైనవారిని తక్షణం అరెస్టుచేయాలని శ్రీ నాగిరెడ్డి గట్టిగా కోరారు.

గ్రామాల్లో భూస్వామ్య విధానం తిరిగి తలెత్తుతున్నదనీ, భూస్వాములకు రాజకీయ అధికారం, పంచాయితీరాజ్య వ్యవస్థద్వారా చేకూరుతున్నదనీ, ఇది కొనసాగితే అరాచకత్వం ఏర్పడగలదనీ ఆయన అన్నారు.

"జిల్లా పరిషత్, పంచాయితీ సమితులు, గ్రామీణుల అవసరములను గుర్తించి వారి ప్రతినిధులుగా ఉపయుక్త కార్యము లొనర్చుచున్నారు. కాని జిల్లా అభివృద్ధి సంఘము లేర్పడుటతో జిల్లాపరిషత్ వెనుకకు నెట్టి వేయబడినదని భావించుచున్నాము.

"ఈ జిల్లా చాల వెనుకబడినదగుటచే వ్యవసాయాభివృద్ధికి విద్యుచ్ఛక్తి విస్తరణ, సబ్సిడీ బాసులు హెచ్చించడము అత్యవసరము గాన అని రెవ్యూనరేటివ్ అగునా కాదా అను ఆలోచనతో సమీక్ష వాటిని కల్పించుటకు పూనుకోవలెనని ప్రార్థించుచున్నాను. స్త్రీలలో విద్యావ్యాప్తి కొరకు ఈ యూరిలో వచ్చే విద్యా సంవత్సరము నుండి స్త్రీల కళాశాల ప్రారంభించమని కోరుచున్నాము." (స్వ. వి)

—:o:—

మే 24 న కోర్కెల దినం

ఆర్. టి. సి. మజ్దూర్ యూనియన నిర్ణయం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 29: ఆర్. టి. సి. మజ్దూర్ యూనియన్ ఇక్కడ రెండు రోజులు సమావేశం జరిపి, మే 24వ తేదీ కోర్కెల దినంగా పరిగణించి జరపటానికి నిర్ణయించారు. ఈ సమావేశం రెండు రోజులు జరిగి యిదే సమాప్తం అయింది.

రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన సభలు జరుపుతారు. మూడారు లక్షల కార్మికుల సమస్యలోని ప్రయోజనాలను పబ్లిక్ సెక్టర్‌లకు కూడ విస్తరించటానికి యీ సభలు జరుగుతాయి. జీతాలు పెంచటానికి బదులీ చేయటం అనేది వుండరాదనికూడా కోరుతూ వీరు సమ్మెకాలు జరుపుతారు.

సమావేశానికి చెందిన శ్రీ టి. పాపారావు అధ్యక్షత వహించారు. మొత్తం 300 మంది ప్రతినిధులు హాజరయారు.

సమావేశం కరువు భత్యంతోట్టు, జీవన వ్యయానికి తగినట్టు లేదనీ, హేతుబద్ధం కానీ ఒక తీర్మానంలో సమావేశం పేర్కొన్నది. అందుచే వర్కర్‌లు చేతాలను నిరసన ప్రకటించి తమకోసమే తీర్మానంలో పేర్కొన్నారు.

మజ్దూర్ యూనియన్‌ను బలపరచాలని ఉద్బోధిస్తూ, బ్రాంచి ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ కె. వెంకటయ్య ప్రభృతులు మాట్లాడారు.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు ఉ. 7_00 మ 1_50, సా 7_00 ఆంగ్లంలో వార్తలు ఉ. 6_40, 8_00 మ. 1_30, సా. 6, రా. 8_00]

శుక్రవారం, మే 3

హైదరాబాద్_ఎ

(405.4 మీటర్లు)

ఉ:— 6.30 సంగీతాతరం 6.45 భక్తి రంజని 7.15 గాంధి మార్గము 7.40 సుప్రభాత 7.45 స్వరవల్లరి 7.55 భక్తి మువ్వ 8.30 వె. అంజనేయులు: సీ.

మ:— 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 పనితావాణి 1.40 చిత్రసీమ.

సా:— 5.55 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయవార్తలు 6.30 గ్రామస్థుల కేడియో గమ్మ 7.15 తెలుగుబాట 7.30 చిత్రసీమ 7.45 క్రాంతిపథకం 8.00 సాహిత్య సందిని 8.30 అతిథ సంగీతం 9.30 మాంతి పద్మనాభరావు :గాత్రం 10.40 జనగణమన.

హైదరాబాద్_బి

కడప (333.3 మీటర్లు)

విశాఖపట్నం (322.6 మీటర్లు)

సా: 5.55 నుండి రా: 10.40 వరకు

మ:— 2.00 సుగం సంగీత .20 సుగం సంగీత్ 2.30 లలిత శివరాం అనుయంకర్: ఖయా .

సా:— 7.30 లఘునాటకిట్ పేటుపు 8.00 లలిత శివరాంఅమయంకర్: ఖయాల్ 8.30 సుగంసంగీత్ 8.45తమాషా 9.00 చిత్రపటాన్ 9.30 ఉర్దూలో కార్యక్రమము 10.00 జనగణమన.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ:— 6.00 సంగీతాతరం 6.10 భక్తి రంజని 6.45 సూక్తిముక్తావళి 7.15 గాంధిమార్గము 7.40 బి. రామచంద్రరావు: వయొలిన్.

మ:— 12. 0 కార్మికుల కార్యక్రమము 1.00 పనితావాణి .

సా:— 5.55 స్థానిక ప్రకటనలు 6.15 జానపదగీయాలు 6.30 చిత్రతరంగిణి 7.15 సంగీతమీలు 7.45 క్రాంతిపథకం 8.00 సాహిత్య సందిని 8.30 బి. రామచంద్రరావు : వయొలిన్ 9.30 సంగీతకచేరీ 10.20 జనగణమన.

మద్రాసు_ఎ

(416.7 మీటర్లు)

ఉ:— 6.00 సంగీతాతరం 6.45 పి. మీనాక్షిసుందరం: నాదస్వరం 7.30 గాంధి అంజలి 8.00 రాగం, తానం, పల్లవి. 8.45 చిత్రగానం 9.15 సుకన స్వామినాథన్: గాత్రం 9.45 వాద్య సంగీతం: వయొలిన్ 10.00పి. మీనాక్షి సుందరం:నాదస్వరం.

మ:— 12.00 కార్మికుల కార్యక్రమము 12.30 పి. ఎ. ఎస్. రాజశేఖరన్ 1.00 స్త్రీల కార్యక్రమము 1.30 వాద్యగోష్ఠి 1.45 చిత్రగానం.

సా: 5.30 సంగీతపాటము 5.45మెల్లిస్పై 6.15 వాణిజ్యవార్తలు 6.30 వాద్యసంగీతం 6.45 సెయింట్ విరుప్పు 8.00 నాటిక 8.30 ఈ మానవుపాట 8.35 మెల్లిస్పై 9.15 రాధా, జయలక్ష్మి :గాత్రం 10.30 చిత్రగానం 11.00 జనగణమన.

హోటల్ మనోరమ

(6 వ పేజీ తరువాయి)

లోని రెస్టారెంటుందు శ్రమపైన సర్వీస్, సరదమైన ధరలు నిర్ధన్ధంగా పాటించడం జరుగుతుంది. ఈ రెస్టారెంటుకు 'ప్రీతం' ని పేరు. మొదటి అంతస్తులోగల ఎయిర్ కండిషన్డ్ రెస్టారెంటు పేరు 'అనుపమ' ఇది మైమరపించేట్టుగా అందముగా నిర్మించిన రెస్టారెంటు. ఇందు లీరిదిద్దిన ప్రతి అలంకరణలు ఒక ప్రత్యేకత గలదు. అహారం విషయంలో గాని, సేవ విషయంలోగాని అవాస్తవికత ఏమాత్రం చేరు. రెండున్నూ ఉన్నత ప్రమాణములకు చెందినవే.

సేవా సమయంలో అలస్యం అకుండా వుండుటకు "ప్రీతం" సమీపములో అధునాతనమైన వంటశాల, శాస్త్రీయముగా నిర్మించబడినది. విద్యుత్ సహాయంతోనూ గాస్ స్టౌలపైనూ ఏమాత్రం పొగరాకుండా పరిశుభ్రంగా ఇచ్చట వంట చేయబడును.

గ్రౌండ్‌ఫ్లోర్ నుండి భూగర్భంలో, రెస్టారెంటుకు చేరడానికి గల మెట్లుంకి ఇరువైపులా బనీస్ తరహా తోట గలదు. నిండుగా ఒరుపుకొనుటకు రెండవ అంతస్తు మీద తోట ఏర్పాటు చేయబడియున్నది. అచ్చట గల కమనీయదగు పచ్చగడ్డి అలంకరించిన కుర్చీలు సేవ చేయును. నయనానందకరమగు అనేక రకముల రంగు రంగుల పూవులు వికసించిన తమ సుందర పదనములతో మనోజ్ఞమైన పరిసరములో అతిథులను ఆప్యాయించును.

ఇక 7 వ అంతస్తు నాబాదీర పరోక్ రూఫ్ గార్డెన్ 'మధుబన్' అను పేరుతో గలదు. ఇచ్చట కూర్చుని అత్యంత రుచిగల ఫలాహారములు తింటూ అంత ఎత్తున వీచే పరిశుభ్రమైన గాలిని అనుభవించవచ్చును. అచ్చట నుండి చుట్టుప్రక్కల గల మనోహరమైన దృశ్యములు తిలకించవచ్చును. విజయవాడలో ప్రవహించు కాలువలు అకనవచ్చని సిల్కు రిబ్బన్‌వలె కనుపించును. చుట్టుప్రక్కల గల అనేక దర్శనీయమైన స్థలములు. అనగా పవిత్ర కృష్ణానది పైనగల వెలుపొడవైన ప్రకాశం బ్యారేజి, కనకదుర్గ దేవాలయం, గాంధి కొండ మొదలైన వాటిని తనివితీర చూడవచ్చును.

అపురూపమైన వస్తువులు సేకరించే వారికి క్రింద అంతస్తులో ఒక షాపు కలదు. యాత్రికులు తమ విజయవాడ పర్యటనకు చిహ్నముగా తమకు నచ్చిన వాటిని కనుక్కొనగలరు. యాత్రికుల ప్రయాణమును అతి శీఘ్రంగా ఏర్పాటు చేయుటకు వీలగునట్లుగా ట్రావెల్ ఏజెంట్స్ ఆఫీసు గూడ క్రింద గలదు. వారు యాత్రికులకు వలసిన సహాయము సంతోషపూర్వకంగా సకాలంలో చేయుగలరు.

విజయవాడకు 10 మైళ్ల దూరమున గల చారిత్రాత్మక ప్రదేశము కొండపల్లి. ఇది విలాస యాత్రికులు సరదాగా గడుపుటకూ వనభోజనాలు ఏర్పాటు చేసుకొనుటకూ అత్యుత్తమమైన ప్రదేశము. ఇచ్చట ప్రపంచ ప్రఖ్యాతి పొందిన కొండపల్లి బొమ్మలు చేతితో నిర్మించినవి అమ్ముతారు. దీనిని త్వరలో యాత్రికుల ప్రధాన కేంద్రంగా రూపొందించుటకు ప్రయత్నములు జరుగుతున్నవి.

ఈ హోటల్ ప్రాజెక్టు వాస్తు కంగా రూపొందించి తీర్చిదిద్దుటకు స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్‌వారు చేసిన సహాయానికి హోటల్ మనోరమ డైరెక్టర్లు తమకృతజ్ఞత తెలుపుకొనుచున్నారు.

న్యూఢిల్లీలోని "చౌదరి అండ్ గుల్‌జార్ సింగ్" అనే సంస్థ శాస్త్రయుక్తంగా ఈ హోటల్ కట్టడ(ప్లాను) నిర్మాణ పథకమును రూపొందించినారు. శ్రీ చౌదరి అమెరికా జపాన్‌లోని హోటల్ ప్లానింగ్ పరిశీలనకు

హోటల్ మనోరమకు శుభాభినందనలు
::
టంకో పిక్చర్స్
విజయవాడ - 3

హోటల్ మనోరమకు
శుభాకాంక్షలు
బి. నాగేశ్వర
ప్రో॥ దసపల్లా చిత్రాలయ క్యాంటీన్
విశాఖపట్నం

హోటల్ మనోరమ
ప్రారంభోత్సవ సందర్భముగా మా శుభాకాంక్షలు
ప్రీమియర్ ఫార్మసి,
మెయిన్‌రోడ్, విశాఖపట్నం_1.
టెలిఫోన్ 2787

హోటల్ మనోరమకు
మా హృదయపూర్వక శుభాభినందనలు
ది వెస్టర్న్ ఆటోమొబైల్స్
ప్రా॥ కె. హరగోపాల్ & బ్రదర్స్, విశాఖపట్నం.
ఆథరైజ్‌డ్ లాంబ్రెట్టా స్కూటర్ & 3 వీలర్ డిస్ట్రిబ్యూటర్లు
విశాఖపట్నం — శ్రీకాకుళం జిల్లాలకు.

మనోరమ హోటల్‌కు
శుభాకాంక్షలు
KEVIER AGENCIES,
MAIN ROAD, VISAKHAPATNAM-1.
డీలర్లు : రాయల్ ఎన్ ఫీల్డ్, బిరా స్టీల్ ఫర్నిచర్, ఎం. ఎం. పోమ్ రబ్బర్ పిల్లోస్, బెడ్స్, రాలీ ఫాన్స్, జి. వి. సైకిళ్లు వగైరా. ఫోన్ : 2460

హోటల్ మనోరమ
ప్రారంభోత్సవ సందర్భముగా మా శుభాకాంక్షలు
ప్రీమియర్ ఫార్మసి,
మెయిన్‌రోడ్, విశాఖపట్నం_1.
టెలిఫోన్ 2787

హోటల్ మనోరమకు
మా శుభాకాంక్షలు
Sri Radha Krishna General Stors
DISTRIBUTORS:- SPARTAN PAINTS
VIJAYAWADA—1

హోటల్ 'మనోరమ'
చిరకాలం ప్రవర్ధమానంగా
వెంపొందాలని ఆకాంక్షిస్తూ
★
ప్రత్యగాత్మ

'హోటల్ మనోరమ'కు
మా శుభాకాంక్షలు
*
పచ్చిపులుసు వెంకటసుబ్బారావు
ప్రెసిడెంటు:
విజయవాడ చేంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ
విజయవాడ

హోటల్ మనోరమ
అవతరణ శుభ సందర్భములో
మా హార్దికాభినందనలు
నటరాజ పిక్చర్స్
విజయవాడ - 3

హోటల్ మనోరమకు
మా శుభాభినందనలు
పద్మ ఏజన్సీస్
మెయిన్ రోడ్ — విశాఖపట్నం_2
డీలర్లు
ఎస్కార్ట్స్ లిమిటెడ్, యూనియన్ కార్బయిడ్ ఇండియా లిమిటెడ్, కర్నాటక కాయర్ (ప్రొడక్ట్స్) (విశాఖపట్నం) రాలీస్ ఇండియా లిమిటెడ్, ఈస్ట్‌కోస్ట్ గ్యాస్ కంపెనీ & ఫుడ్ పాయ్స్ & పెర్సిరైజర్ లిమిటెడ్.

దుర్భిక్ష ప్రాంతాలకు సహాయం చర్యలు

కేంద్రానికి నచ్చజెప్పినట్లు అనంతపురంలో ముఖ్యమంత్రి ప్రకటన

అనంతపురం, ఏప్రిల్ 29 : నాలుగవ ప్రణాళికా కాలంలో ఆంధ్రప్రదేశ్‌లో దుర్భిక్షానికి గురి అయిన జిల్లాలలో సహాయ చర్యల అమలుకు నిధులను కేటాయించవలసిన అవసరాన్ని గురించి తాము కేంద్రప్రభుత్వానికి నచ్చజెప్పినట్లు ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి గారు రాత్రి ఇక్కడ తెలియజేశారు.

జిల్లా పరిషత్ నూతన భవనాలకు ప్రారంభోత్సవం చేస్తూ శ్రీ బ్రహ్మానందరెడ్డి సహాయక కార్యక్రమాల అమలుకు అప్పుడే చర్యలు తీసుకోబడినాయన్నారు. దుర్భిక్షానికి బాగా గురి అయిన ప్రాంతాల అవసరాలను దృష్టిలోకి తీసుకొని, వాటికి అవసరపు నిధులు కేటాయించడం జరుగుతుందని ఆయన అన్నారు.

అనంతపురంలో ఒక దానశీలుడు మహిళా కళాశాల స్థాపనకు రు 2 లక్షలు విరాళం యిస్తానని వాగ్దానం చేసినందున, ప్రభుత్వం దీనిని మంజూరు చేస్తుందని ముఖ్యమంత్రి అన్నారు.

అంతకు ముందు ముఖ్యమంత్రికి జిల్లా పరిషత్ తరపున సమర్పించిన సన్మానపత్రంలో జిల్లాలో దుర్భిక్ష పరిస్థితిని వివరించారు.

సన్మాన పత్రంలో యిట్లా ఉంది:—

"ధైర్యము త్యాగములతో ప్రజాసేవ చేయుచున్నందుకు మీరు రాష్ట్ర ప్రజలలో మానము విశ్వాసము చూరగొన్నారు. దేశములో పటురాష్ట్ర ప్రభుత్వములు అస్థిరముగా నుండగా ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వం పటిష్టముగా కొనసాగుచుండుట గమనార్హము. దేశాయకులలో తామొక విశిష్ట స్థానమున్నదే అగ్రనిలిచినారు.

"మా జిల్లా ఎనివార్యమగు క్షామములో బాధపడుచుండుట తామెరుగుదురు. నిన్న మాలో ప్రజలు బాగుగా సాయినారు. అయినప్పటికి మూలములో తాపము విచ్చేయుటతో పరిస్థితి అలుపు దిగుచు గలదు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ బృందము, రాష్ట్ర మంత్రి వర్గంలోని మీ సహచరులు వచ్చి చేసిన దేమో హామీలు అగుపించుచు. మా విజ్ఞప్తులు అనుకున్నంత ఫలితమివ్వక యథాస్థితిలోనే ఉన్నవి. దుర్భిక్షము నల్ల ఈ జిల్లా అనుభవించు బాధలను ఇంతవరకు వచ్చిన సహాయము అత్యల్పము. శాశ్వత నివారణ కెట్టి ప్రయోగములు చేపట్టలేదు. కత్తిమీద సాము చేయుచు ప్రమాదమనకు లోనై ప్రజలు చిరకాలము నిలువజాలరు గాన ఈ జిల్లాకు శాశ్వత క్షామ విముక్తి గల్గుటకు మేము ప్రణాళికలు వెంటనే మంజూరు చేయగోరుచున్నాము.

"జిల్లా పరిషత్, పంచాయితీ సమితులు, గ్రామీణుల అవసరములను గుర్తించి వారి ప్రతినిధులుగా ఉపయుక్త కార్యము లొనర్చుచున్నారు. కాని జిల్లా అభివృద్ధి సంఘము లేర్పడుటతో జిల్లాపరిషత్ వెనుకకు నెట్టి వేయబడినదని భావించుచున్నాము.

"ఈ జిల్లా చాల వెనుకబడినదగుటచే వ్యవసాయాభివృద్ధికి విద్యుచ్ఛక్తి విస్తరణ, సబ్సిడీ బాసులు హెచ్చించడము అత్యవసరము గాన అని రెవ్యూనరేటివ్ అగునా కాదా అను ఆలోచనతో సమీక్ష వాటిని కల్పించుటకు పూనుకోవలెనని ప్రార్థించుచున్నాను. స్త్రీలలో విద్యావ్యాప్తి కొరకు ఈ యూరిలో వచ్చే విద్యా సంవత్సరము నుండి స్త్రీల కళాశాల ప్రారంభించమని కోరుచున్నాము." (స్వ. వి)

—:o:—

హోటళ్లలో హరిజనులతో పాటు ఇతరులకూ ప్రవేశం

మంత్రి అరిగె రామస్వామి సలహా

(స్వకీయ విలేఖరి)

కర్నూలు, ఏప్రిల్ 29: జాతీయ సమైకతను పెంపొందించటానికి, అస్పృశ్యతను నిర్మూలించటానికి గాను హాస్టల్సులో హరిజన విద్యార్థులనే గాక ఇతర కులాలకు చెందిన విద్

ప్రారంభకులు:
శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి

2-5-68

హోటల్ మనోరమ

విజయవాడ

ప్రారంభోత్సవ ప్రత్యేకానుబంధం

ప్రారంభ సభాధ్యక్షులు
శ్రీ కొండాలక్ష్మణ్ బాపూజీ

హోటల్
మనోరమ
ప్రారంభ సందర్భముగా
మా అభినందనలు.
★
కందుల వెంకట్రాది
బ్రా॥ రాజా సిల్క్ స్టోర్స్
మెయిన్ రోడ్,
విశాఖపట్నం-2

కీ. శే. శ్రీ పి. లక్ష్మణరావు
వెల్‌కం హోటల్స్ వ్యవస్థాపకులు.



కీ. శే. శ్రీ జి. కె. మంగరాజు
పూర్ణా పిక్చర్స్ వ్యవస్థాపకులు

శుభాకాంక్షలు
★
పసుమర్తి
వెంకటరావు
టింబర్ మర్చంట్
డీలరు: బరా టేకు, రాయపూర్ టేకు
నల్లమద్ది, సాల్‌వుడ్, ఎగిసా వగైరా
విశాఖపట్నం 1

మనోరంజనివై జనులందరి
నోళ్లతో పొగడబడుచూ, చిరునవ్వుతో
రమ్మని ఎల్లర నాహ్వానించుచూ, నాయక
మణివై ఉజ్వల భవిష్యత్తుతో వర్ధిల్లు!
మనోరమా!
అందుకొను మా శుభాకాంక్షలు
వీరన్న స్టుడియో,
విజయవాడ.

హోటల్ మనోరమ
ప్రారంభ శుభసందర్భమున
మా హృదయపూర్వక అభినందనలు
*
కాంతి ప్రింటింగ్ వర్క్స్
విజయవాడ-2 ఫోన్: 5447

శ్రీ పి. మాధవరావు
మేనేజింగ్ డైరెక్టర్

శ్రీ జి. కామరాజు
(డైరెక్టర్)

శ్రీ పి. భోజారావు
(డైరెక్టర్)



శ్రీ జి. ఎన్. మంగరాజు
(డైరెక్టర్)

అభినందనలు
టూరిస్టు సేవకై నిర్మింపబడిన "హోటల్ మనోరమ" అవతరణ శుభసమయంలో శ్రీ జి. కామరాజు వారి బృందమును యివే నా హృదయపూర్వక అభినందనలు.
ఇట్లు,
బి. విఠలాచార్య
ఫిలిం ప్రొడ్యూసర్, మద్రాస్-7.

హోటల్ మనోరమకు
హార్దికాభినందనలు
కోహినూర్ ఇంజినీరింగ్ వర్క్స్ 1964
(వాసవీ మూవీ ఫైనాన్సియర్స్, వాసవీ మూవీస్)
విజయవాడ — ఫోన్స్: 5877, 5977.

అతిథుల ఆనందనిలయమే మనోరమ

దేశ ఆర్థికాభివృద్ధికి, విలాస యాత్రాభివృద్ధికి అందులో ముఖ్యంగా విదేశయాత్రికుల విలాసయాత్రాభివృద్ధి ఎంతైనా అవసరం. ఈ విలాస యాత్రలను అధికతరం చేయుటకు దేశంలోని పలుప్రాంతాలలో యాత్రికులకు, ముఖ్యంగా విదేశయాత్రికులకు అనువైన హోటళ్ళ నిర్మాణము అత్యంత వాంఛనీయము.

ఆంధ్రప్రదేశ్‌లోని ఈ ప్రాంతంలో విలాస యాత్రలను పెంపొందించుటకు విజయవాడలో నిర్మించబడిన "హోటల్ మనోరమ" దక్షిణ భారతదేశంలో విలాస యాత్రికులకూ, విదేశ యాత్రికుల వర్యటనాభివృద్ధికి నిర్మించబడిన ఉత్తమోత్తమ టూరిస్టు హోటళ్ళలో ఒకటి.

ప్రప్రథమంగా హోటల్ మనోరమ గురించి ఒక ముఖ్యవిషయం ప్రస్తావించక తప్పదు. కీ॥శే॥ శ్రీ పి. లక్ష్మణరావు గారు 1926 సంవత్సరంలో విజయవాడలో వెల్‌కం గ్రూపు హోటల్సు స్థాపించి హోటల్సు నిర్వహణలో ఒక అత్యున్నత ప్రమాణమును నెలకొల్పినారు. అదేవిధంగా కీ॥శే॥ శ్రీ జి. కె. మంగరాజుగారు ఫిలిం సర్కిలుకు, ముఖ్యంగా తెలుగు చలనచిత్ర పరిశ్రమకే మార్గదర్శకులు. నేడు విజయవాడను తెలుగు చలన చిత్ర పరిశ్రమకు ముఖ్య కేంద్రంగా రూపొందించుటకు వీరి అకుంఠితదీక్ష, అచంచల విశ్వాసాలే కారణం అదిగాక పూర్ణా యాత్రాస్పెషల్ ట్రెయిన్స్ నడిపి యాత్రా పరిశ్రమకు వీరు ఎనలేని సేవ చేసినారు. నేటి ఈ హోటల్ మనోరమ వారిరువురి అడుగుజాడల్లో వారి పుత్రులు "టూరిస్టు" సేవకై నెలకొల్పిన మహత్తర నిర్మాణము.

శ్రీ పి. లక్ష్మణరావుగారి కుమారులు శ్రీ పి. భోజారావు, శ్రీ పి. మాధవరావుగారలు గత అనేక సంవత్సరములుగా విభిన్న ధృక్పథాలుగల ఆధునిక యాత్రికుల అవసరములను బట్టి, అభిరుచులలో కలిగిన మార్పులకు అనుగుణంగా హోటలు నిర్వహణలో నూతన ప్రమాణములను సాధించిరి.

విలాస యాత్రికులకై విజయవాడలో అన్ని సౌకర్యములతో ఒక అధునాతన హోటల్ నిర్మించవలెనని శ్రీ పి. మాధవరావు (ఎం.పి. హెచ్.సి.ఐ.) (లండన్). శ్రీ జి. కామరాజు (ది పూర్ణా పిక్చర్స్ ప్రై. లి. మేనేజింగ్ డైరెక్టర్) గారలు చేసిన కృషిఫలితమే ఈ హోటల్ మనోరమ. శ్రీ కామరాజు విదేశాలలో విస్తారముగా పర్యటించి వివిధ దేశములలోగల హోటళ్ళ నిర్మాణ నిర్వహణా పద్ధతులను అవగాహన చేసుకొని హోటల్ మనోరమ యజమానులైన వెల్‌కం పూర్ణా ఎంటర్‌ప్రైసెస్ (ప్రై. లి.) కు శ్రీ పి. మాధవరావు మేనేజింగ్ డైరెక్టరుగాను, శ్రీ జి. కామరాజు, శ్రీ పి. భోజారావు, శ్రీ జి. ఎన్. మంగరాజుగారలు డైరెక్టర్లుగాను వారు.

పై చెప్పిన విధంగా ఈ హోటల్ మనోరమ రెండు వర్గములకు చెందిన అనుభవజ్ఞులైన వ్యక్తుల నిర్వహణలో వున్నది. ఒక వర్గము హోటల్ వ్యాపారంలోను, మరొక వర్గం చలనచిత్ర పరిశ్రమలోను సిద్ధహస్తులైనవారు. ఈ ఇరువర్గముల సమిష్టి కృషి ఫలితమే ఈ మనోరమ. ఈ ఇరువర్గముల ముఖ్య ఆశయమైన మనోరంజకత్వము ఇందు ప్రతిఫలించుచున్నది.

అధునాతనమైన ఈ 7 అంతస్థుల కట్టడము, భారత ప్రభుత్వ టూరిస్టు శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సమాచార శాఖలచే ఆమోదించబడిన త్రీ స్టార్ ప్రమాణమునకు అనుగుణంగా వున్నది. ఇది విజయవాడలో ప్రధానమైన వాణిజ్య పరిసర ప్రాంతములకు మిక్కిలి సమీపముగా, హైదరాబాద్, మచిలీపట్నం హైరోడ్డులో వున్నది. గన్నవరం విమానాశ్రయంనుంచి కారులో 15 నిమిషములు, విజయవాడ రైలుస్టేషనునుంచి 3 నిమిషములు, బస్ స్టాండునుంచి ఒక నిమిషములో ఈ హోటల్‌ను చేరవచ్చు.

హోటల్ మనోరమ విలాస యాత్రికులకు స్వర్గతుల్యమైన భవనం. ఇందు అతి అధునాతనమైన అన్ని సౌకర్యములతో కన్నుల పండువుగా, పరిశుభ్రముగా అమర్చబడిన 50 గదులు కలవు. సెంట్రల్ ఎయిర్ కండిషన్డ్ ప్లాంటుచే అనేక గదులు ఎయిర్‌కండిషన్ చేయబడినవి. సాయంత్రపు చల్లగాలిని చవిచూచుటకై బాల్కనీలు లేదా ఆధునిక కిటికీలూ అమర్చబడినవి. ఈ హోటలునందు 4 రకముల గదులు గలవు. సింగిల్, డబుల్, సూపర్‌డీలక్స్ సూట్, స్టుడియో డబుల్ రూములు. వ్యాపార విషయాలకు ఆఫీసు రూముగాను, వలసినపుడు వడకగదిగాను ఉపయోగపడుట ఈ స్టుడియో డబుల్ రూము ప్రత్యేకత.

ప్రతి గదిలోను ఓలిపోన్ సౌకర్యముతో బాటు అదనపు సౌకర్యములు అనేకం కలిగిన బడినవి. ప్రక్కనేగల పరిశుభ్రమైన స్నానపు గదులలో వేడి, మరియు చల్లని నీరు లభించును పడకమీదనుండి లేవకుండానే విద్యుద్దీపములు వెలిగించుటకు, కాల్ బెల్ వాడుటకు ఏర్పాటుచేయబడినవి. చదువుకొనడానికి ప్రత్యేకమైన విద్యుద్దీపములు అమర్చబడినవి. ప్రతి ఎయిర్‌కండిషన్ గదిలోను రేడియో కలదు. గదిలో అత్యంత ఆకర్షణీయంగా, దుమ్ము లేకుండా వుండుటకు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా వుండుటకు లినోలియం టైల్సు అమర్చబడినవి.

కేటరింగ్ కాలేజీలో ఉత్తీర్ణులై సుశిక్షితులైన ఉద్యోగులు ఈ హోటల్‌నందు అతిథులను సంతృప్తిపరచెదరు. కాల్‌బెల్ కొక్కగానే మీ అవసరము తీర్చుటకు వెనువెంటనే హాజరగుటకు చిరునవ్వుతో ఉత్సాహవంతులైన సేవకులువెల్ల వేళలందునూసిద్ధముగానుందురు.

కార్లులో వచ్చే ప్రయాణికులకు వారి వారి కార్లను నిలుపుటకు ప్రత్యేకమైన పార్కింగ్ ఏర్పాటుచేయబడినవి.

అడుగిడిన వెంటనే అత్యంత ఆప్యాయతతో ఆహ్వానిస్తూ సకల సౌకర్యములను సమకూర్చి మరల మరల ఇదే హోటల్‌కు రావలెననే అభిలాషనుకలిగింపజేయు 'రిసెప్షన్' యిచ్చుట కలదు. ఒకసారి ఈ మనోరమ యందు బస చేసినవారు ఆ సుఖానుభవము ఎన్నటికీ మరువ లేరనుట తథ్యము.

ప్రస్తుతం డ్యూయెల్‌స్పీడ్ ఆటోమేటిక్ లిఫ్టు అమర్చబడినది. నిశ్శబ్దముగా అతి శీఘ్రముగా కుదుపులేకుండా చేరవలసిన అంతస్తుకు చేర్చగలదు. అనతికాలంలో మరి రెండు లిఫ్టులు అమర్చుటకు ఏర్పాటు చేయబడుతున్నది. అప్పుడొక లిఫ్టు ప్రత్యేకంగా సర్వీస్ లిఫ్టుగా ఉపయోగపడును.

మొదటి అంతస్థులో సమావేశములకు, విందులకు ఉపయోగపడు విశాలమైన హాలు కలదు. అది వ్యాపారుల సమావేశాలకు మరియు ఇతర సాంఘిక సంక్షేమ సమావేశాలకు అనువుగా అతి రమణీయంగ ఏర్పాటు చేయుడమైనది.

ఈ హోటలునందు రెండు రెస్టారెంట్లు గలవు. వాటిలో ఒకటి అండర్‌గ్రౌండ్ (భూమిలో) గలదు. దీనిలో ఒకేసారి 120 మంది కూర్చొనుటకు సువిశాలమైన చోటు కల్పింపబడినది. రెండవది మొదటి అంతస్థులో ఎయిర్‌కండిషన్‌తో గలదు. దీనిలో ఒకేసారి 60 మంది అతి సౌకర్యముగా కూర్చొన వచ్చును. ఈ రెండు రెస్టారెంట్లలోను వివిధ రకములు రుచిగల శాఖాహార ఫలహారములు, మిష్టాన్నాదులు లభించును. 'ఎస్‌ప్రెస్సో కాఫీ' ఇచ్చుట ఒక ప్రత్యేకత. భూగర్భ భాగం

(మిగతా 5 వ పేజీలో)

శుభాకాంక్షలు
"హోటల్ మనోరమ"
అవతరణ మహోత్సవ సందర్భంలో
(చలనచిత్ర నిర్మాతలు) శ్రీ జి. కామరాజుకు, వారి సహ డైరక్టర్లకు హృదయపూర్వక శుభాకాంక్షలు
ఆజమ్ ఆర్ట్స్
మద్రాసు

హోటల్ మనోరమకు
శుభాకాంక్షలు
జె. వి. ఆర్. సుబ్బారావు, మద్రాసు
ESSEM PLASTIK INDUSTRIES
ప్లాస్టిక్ బ్యాగ్స్, వాలట్స్, పర్సులువగైరా తయారుచేయువారు.

"మనోరమ"
ప్రారంభ శుభ సమయాన
ఉజ్వల భవిష్యత్తు వాంఛించుతూ
ఇవే మా శుభాకాంక్షలు
జె. వి.
ఫిలిం సర్కిలు
19, నార్త్ బోగ్ రోడ్,
మద్రాసు-17.

"హోటల్ మనోరమ"
ఉజ్వల భవిష్యత్తు నభిలషిస్తూ
ఇవే నా హృదయపూర్వక
శుభాకాంక్షలు
శ్రీ నూలి వెంకట సోమరాజు B.Sc.
ప్రొప్రయిటర్: శ్రీ సుబ్బరాజు పిక్చరు వ్యాలెన్
పార్టనర్: మినర్వాటాకీసు - పెనుగొండ. ప॥ గో॥ జిల్లా

ఫోన్: 3785
రెసిడెన్స్: 3785-A
టెలిగ్రామ్స్: స్క్రూవేర్
శ్రీ పాండురంగ ఇంజినీరింగ్ కంపెనీ
పాండురంగ ఎంటర్‌ప్రైసెస్
కాంట్రాక్టర్స్, ఇంజినీర్స్ అండ్ కంట్రాక్టర్స్
గాంధీనగర్ ... విజయవాడ-3
(1) బ్రాంచి: ఏలూరు: ఫోన్: 536
(2) బ్రాంచి: వ్రతాశం రోడ్, విజయవాడ-2: ఫోన్: 5176
దయచేసి సంప్రదించండి:
అధునాతన శానిటరీ సామగ్రి — డెకొరేటివ్ బిల్డింగ్ మెటీరియల్స్ వగైరాలకు:
శానిటరీ వేర్స్, హిందుస్థాన్ ఫైర్‌పోర్డ్, టేక్ ఫ్లయ్‌వుడ్, పేటరింగ్ ఫ్లయ్‌వుడ్, పాడ్ పైప్ వుడ్, బ్రిటిష్ పెయింట్సు, స్నోసెమ్ సిమెంట్, ఎవరెస్ట్ ఆస్బెస్టాస్ సిమెంట్ షీట్స్, ఆస్బెస్టాస్ పాయిల్ పైప్, పైప్‌లు వగైరా, సి. ఐ. పైప్‌లు, సి. ఐ. మాన్‌హోల్ కవర్స్, ఫ్రేములు వగైరా. మొజాయిక్ ఫ్లోరింగ్ మెటీరియల్స్ వగైరా, ఆర్. సి. సి. పైపులు (తయారుచేయుదురు స్క్రూవేర్ పైపులు, సెంట్రల్ మూవర్స్ అభించును.

మనోరమ
నిర్మాణ సాంకేతిక బృందము

శ్రీ S. కొండలరావు మరియు బృందము	—	వడ్రంగము, ఫర్నిచర్
,, Y. కోటేశ్వరరావు మరియు బృందము	—	తాపీ
,, M. వెంకటేశ్వరరావు	—	ఎలక్ట్రీషియన్
,, A. పేరయ్య మరియు బృందము	—	పెయింటింగ్
,, K. సామ్యేల్	—	ప్లంబర్
,, V. ప్రభాకర్	—	సూపర్‌వైజర్
,, G. ప్రభాకరమూర్తి	—	స్టోర్సు
,, P. యార్యాంపు	—	కట్టడసాంకేతికపర్యవేక్షణ
,, Ch. వెంకటేశ్వరరావు	—	—డిటో—

మెసర్స్ చౌదరి అండ్ గుల్జార్‌సింగ్ (న్యూఢిల్లీ) — వాస్తుశాస్త్ర నిపుణులు

హోటల్ మనోరమ
ప్రారంభోత్సవ శుభ సందర్భమున
మా హృదయపూర్వక శుభాకాంక్షలు
Sree Panduranga Industries
Manufacturers & Contractors
MOSAIC FLOORING TILES
Phone No 1037 • GUNTUR-1 (A.P.)